# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 06-5-2024 | సంపుటి: 17 | సంచిక: 56 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

**ప్రజ్వల్ రేవణ్ణ బాధితులకు ఆర్థిక సహాయం**



కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ ప్రధానమంత్రి దేవెగౌడ మనవడు, ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ చేతిలో లైంగిక వేధింపులకు గురైన బాధితులకు ఆర్థిక సహాయం చేయనున్నట్లు మిగతా 2లో..

## రేవంత్, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ల మధ్య డైలాగుల వార్

**ఆరు గ్యారంటీల మధ్య కత్తులు నూరుకుంటున్న అధికార ప్రతిపక్షాలు**



తెలంగాణ దంగల్‌లో చీరల గోల–మాటల లీల...మంటలు రేపుతోంది. ఆరు గ్యారంటీల మధ్య అధికార ప్రతిపక్షాలు కత్తులు నూరుకుంటున్నాయి. సీఎం రేవంత్, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ల మధ్య డైలాగుల మిగతా 2లో..

# కోట్ల రూపాయల ట్యాక్స్ వసూలు

## రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్



రాహుల్, రేవంత్ టాక్స్ విధిస్తున్నారు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నీ స్కాములే

తెలంగాణలో 10 సీట్లు గెలుస్తాం

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

కాగజ్‌నగర్ లో వికాస సంకల్ప యాత్ర

మే 5 : తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ (రాహుల్/రేవంత్)టాక్స్ విధిస్తున్నదని, రాష్ట్రంలో కోట్ల రూపాయల ట్యాక్స్‌లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. ఆదివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన వికాస సంకల్ప యాత్ర, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన 'ఇందూరు విశాల జనసభ'లో ఆయన మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నీ స్కాములే ఉంటాయని చెప్పారు. కాంగ్రెస్ కాలంలో రోజూ బాంబు దాడులు జరిగేవని, ఇప్పుడా పరిస్థితి లేదని, ప్రశాంతంగా ఉందన్నారు. మజ్లిస్, ఒవైసీ అంటే కాంగ్రెస్‌కు భయమని, కాంగ్రెస్, ఓవైసీ ఒక్కటేనని, అందుకే రామమందిర ప్రారంభోత్సవానికి రాహుల్ గాంధీ హాజరు కాలేదన్నారు. రిజర్వేషన్లు రద్దు అంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, తన వీడియోను కూడా తప్పుగా మిగతా 2లో..





## 30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తాం

### అధికారంలోకి వచ్చిన వెంటనే భర్తీచేస్తాం

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పెంచుతాం
- బిజెపి అధికారంలోకి వస్తే రద్దవుతాయి
- తెలంగాణ సంక్షేమ పథకాలు దేశమంతా అమలు చేస్తాం
- ప్రతి మహిళ ఖాతాలో ఏడాదికి లక్ష జమ చేస్తాం
- నిరుద్యోగులకు ఉద్యోగం గ్యారంటీ ఇస్తాం
- తెలంగాణ లో ఆదివాసి గిరిజ నుల భూ సమస్యను పరిష్కరి స్తాం
- ఉపాధి పథకం కూలి రూ 400 చెల్లిస్తాం
- ఆదివాసి మహిళ సుగుణను గెలిపించండి

నిర్మల్ జన జాథర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

- ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి బిజెపికి అధికార మిస్తే దేశంలో అమలవుతున్న రిజర్వేషన్లన్నీ రద్దవుతాయని, రాజ్యాంగాన్ని కూడా మార్చే కుట్ర జరుగుతోందని ప్రజలం దరూ గమనించాలని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రస్తుతము న్న 50% రిజర్వేషన్లను పక్కన పెట్టి జనాభా ప్రాతిపదికన అధి గమించి రిజర్వేషన్లు మిగతా 12లో..

## మోదీ పాలనలో ఎవరికీ ఒరిగిందేమీ లేదు

మోదీ పాలనలో అడ్డగోలుగా ధరలు

అచ్చేదిన్ వచ్చిందా? అచ్చేదిన్ రాలేదు..

కానీ సచ్చేదిన్ మాత్రం వచ్చింది



- అడ్డగోలు ధరలు పెరిగిపోయాయి
- అమృత్ కాల్ వచ్చిందా?
- బేటీ పడావో.. భేటీ బచావో వచ్చిందా?
- 'జన్‌ధన్ ఖాతాలో డబ్బులు పడ్డయా?
- జగిత్యాలలో రూ.15లక్షలు వచ్చినయటకదా?
- దేశానికి వందలక్షల కోట్ల అప్పు పెరిగింది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు అదే మంగళం
- రోజుకో ఒట్టు పెడుతున్న సీఎంను నమ్మొచ్చా?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపాటు

కేంద్రంలో మోదీ ప్రభుత్వ పాలనలో దేశంలో అడ్డగోలుగా ధరలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. ఆయన పాలనలో ఎవరికీ ఒరిగిందేమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో ఆదివారం జరిగిన రోడ్‌షోలో బీజేపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వ పాలనలో దేశంలో అడ్డగోలుగా ధరలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. ఆయన పాలనలో ఎవరికీ ఒరిగిందేమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో ఆదివారం జరిగిన రోడ్‌షోలో బీజేపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నరేంద్ర మోదీ పదేళ్లు అయ్యింది దేశానికి ప్రధాని అయి.. అచ్చేదిన్ వచ్చిందా? అచ్చేదిన్ రాలేదు..కానీ సచ్చేదిన్ మాత్రం వచ్చింది. అడ్డగోలు ధరలు పెరిగిపోయాయి. అమృత్ కాల్ వచ్చిందా? మిగతా 2లో..

## స్వప్రయోజనాల కోసమే రెండు పార్టీల పాకులాట

**ఓట్ల కోసం దేశంలో చిచ్చుపెట్టే ప్రయత్నం**

**ప్రధాని మోదీ కీలక వాఖ్యలు**

స్వప్రయోజనాల కోసమే కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు పాకులాడుతున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. రెండు పార్టీలు తమ పిల్లల భవిష్యత్తు కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ లోని ఇటావాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ ప్రసంగించారు.మోదీ ఉన్నా, లేకున్నా దేశం ఉంటుందని అన్నారు. పదేళ్ల పదవీ కాలం తర్వాత ప్రజల ఆశీస్సు కోసం



మిగతా 2లో..

## నల్లగొండ జిల్లాలో అకాల వర్షం

**విరిగిన చెట్లు, కూలిన విద్యుత్ స్తంభాలు**

**నేలరాలిన మామిడి కాయలు, నిమ్మకాయలు**

**రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులు వర్ష సూచన**

గాలిదుమారంతో కూడిన వర్షం అతలాకుతలం చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులు కురిశాయి. పిడుగుల వర్షం పడింది. ఈదురుగాలులకు పలు చోట్ల ఇంటిపైకప్పు రేకులు ఎగిరి పడ్డాయి. చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. తోటల్లో మామిడి కాయలు, నిమ్మకాయలు కింద రాలాయి. పిడుగుపాటుకు ఒక వ్యకి చనిపోయాడు. మిగతా 12లో..



## నిర్మల్ సభలో రాహుల్ పచ్చి అబద్ధాలు

మహిళలకు రూ.4 వేలు ఇస్తున్నామనడం హాస్యాస్పదం

మల్కాజిగిరి, సికింద్రాబాద్ రోడ్డుషోలలో కేటీఆర్



రాష్ట్రానికి వచ్చిన రాహుల్‌గాంధీ నిర్మల్ సభలో పచ్చి అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,500, పింఛన్ రూ.4 వేలు ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ అమాయకుడు అని, ఇక్కడి కాంగ్రెస్ నేతలు రాసిచ్చింది చదివారని పేర్కొన్నారు. అసలు రేవంత్‌రెడ్డి ఎన్నికలు అయ్యాక కాంగ్రెస్‌లో ఉంటాడో, ఉండడో చూసుకోవాలంటూ రాహుల్‌గాంధీకి హితవు పలికారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ అభ్యర్థి టీ పద్మారావుగౌడ్‌కి మద్దతుగా ఆదివారం ఆయన ఎల్బీనగర్, ఉప్పల్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో రోడ్‌షో నిర్వహించారు. కర్మన్‌ఘాట్, ఉప్పల్‌క్రాస్‌రోడ్, ముషీరాబాద్, రాంనగర్ క్రాస్‌రోడ్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌ల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను తక్కువ అంచనా వేసి రాహుల్‌గాంధీ అబద్ధాలు చెప్పారని విమర్శించారు. మిగతా 2లో..

# సంపాదకీయం

## బుజ్జగింపు రాజకీయాలను దూరం పెట్టాలి

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటిపార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్నయినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వంద్వంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతలి కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే విపరీత పరిణామాలు రావచ్చు. భారతదేశంలో మాత్రమే ప్రజలంతా కలసిమెలసి జీవించే విధంగా ముందుకు సాగుతున్నారు.ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. భాజపా వ్యతిరేక గళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మ గా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని దుయ్యబడుతున్న తీరు సరికాదు. సమస్యలపై నిలదీయాల్సిన పార్టీలు, లేదా నేతలు రాజకీయ స్వలాభం కోసం బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మానుకోవాలి. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణిని విడనాడాలి. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో ఆయా పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా ఉండాల్సిందే. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి దేశంలో లేని సమస్యలను ఎజెండాగా చేసి ప్రచారం చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ జాడ్యం నుంచి బయటపడాలి. ప్రజలకు తాయిలాలు ప్రకటించడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం పక్కన పెట్టాలి. కేవలం ప్రజా సమస్యలు, దేశ సమస్యలు ఎజెండాగా ఎన్నికల్లో ప్రచారం చేయాలి. అప్పుడే వశ్వసనీయత ఉంటుంది. అందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలి. భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు బిజెపి కావచ్చు,కాంగ్రెస్ కావచ్చు.. ఇతర పార్టీలు కావచ్చు.. చేయరాదు. ఇలాంటి వాటిని ఇసి తీవ్రంగానే పరిగణించాలి. అలాంటి వారిని కెసిఆర్ లాగా ప్రచారానికి దూరం చేయాలి.

# మోదీ పాలనలో ఎవరికీ ఒరిగిందేమీ లేదు

మొదటిపేజీ తరువాయి..

బేటీ పడావో.. భేటీ బచావో వచ్చిందా?' అని ప్రశ్నించగా రాలేదని జనం నినదించారు. 'జన్‌ధన్ ఖాతాలో డబ్బులు పడ్డయా? జగిత్యాలలో రూ.15లక్షలు వచ్చినయటకదా? మోదీ వచ్చినయని చెబుతున్నడు. జగిత్యాలలో ఎవరికీ రాలేదా?' అని అనగా.. 'రాలేదు' అని చెప్పారు. 'ఇవాళ భారతదేశ రూపాయి విలువ డాలర్‌కు వ్యతిరేకంగా చూస్తే.. చాలాహీనంగా రూ.84కి పడిపోయింది. ఎగుమతులు బంద్ అయ్యాయి. దిగుమతులు పెరిగాయి. దేశానికి వందలక్షల కోట్ల అప్పు పెరిగింది. ఏ ఒక్క వర్గానికి కూడా మోదీ హయాంలో న్యాయం జరుగలేదు' అన్నారు.'మీ అందరికీ తెలుసు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకాన్ని పుట్టించి.. దాదాపు ఆరేడు సంవత్సరాల్లో రైతుల ఖాతాల్లో వేసినం. రైతుబంధు రైతులందరికీ? ఏం పడాలి. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు ఏం పడాలి.. మేం రైతుభరోసా ఇస్తం. రూ.7500 ఇస్తం.. సంవత్సరానికి రూ.15వేలు ఇస్తం అన్నరు' మరి రూ.15వేలు ఇచ్చారా? అని ప్రశ్నించగా రాలేదని జనం నినదించారు. 'మొదటి రూ.5వేలే దిక్కులేవు. రేపు మేం పొలం దున్నినోనికే వేస్తం.. చేసిన వాళ్లకే వేస్తం. ఐదెకరాలకు పరిమితం పెడతాం అంటున్నరు. లిమిట్ పెడతా అంటే 20-25 ఎకరాలకు పెట్టాలి. ఐదారు, ఐడెకరాలు, ఎనిమిదెకరాల రైతులు ఏం తప్పు చేశారు. యాసంగి వడ్లన్నీ కొంటున్నరా? నేను అన్నవస్త్రానికిపోతే ఉన్న వస్త్రం పోయినట్లున్నది. అడుక్కోవడానికి పోతే.. ఉన్నగోషి కూడా గుంజుకున్నట్లున్నది. కొత్త స్కీమ్‌లు గంగలో కలిసినయ్. ఒక్కటీ అమలుకాలేదు. పాత స్కీమ్‌లు బంద్‌పెట్టే దుర్మార్గం జరుగుతుంది. ఐటీలో, పారిశ్రామిక రంగంలో వేలకోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఇవాళ పేపర్లలో వార్తలు ఉన్నయ్. ప్లాస్టిక్, అల్యూమినియం ఇండస్ట్రీస్ బేజారవుతున్నయ్. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని చెబుతున్నరు. రాష్ట్రం పరువు గంగలో కలిసిపోతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.'నేను మీ అందరినీ కోరేది ఒకటే.. ఈ దుర్మార్గ ప్రభుత్వం ఏమీ చేయదు. ఇవాళ కొందరు మాట్లాడుతున్నరు. ఏం మాట్లాడుతున్నరు ? బీజేపీకి, కాంగ్రెస్‌కి పోటీ ఉన్నది? బీఆర్ఎస్‌కు ఎంపీలు ఎందుకు అని మాట్లాడుతున్నరు ? నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారు. నాలుగు రూపాయలన్నా చేశారా? ఏమన్న అభివృద్ధి చేశారా? ఇక్కడ అర్వింద్ ఎంపీగా గెలిచిండు. పొద్దున లేస్తే విషం చిమ్మడం తప్ప నాలుగు రూపాయల పని అయ్యిందా? పసుపు బోర్డు వచ్చిందా? నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిచిండా? మరి వీళ్లకు ఎందుకు ఓటు వేయాలి ? మోదీ చెప్పింది ఏం జరుగదు. ఎంపీలు గెలిచి ఏం చేయరు.. ఈ రాష్ట్రంలో ఒక కేంద్రమంత్రి ఉంటే.. ఐదురూపాయల అభివృద్ధి జరుగదు. దీనికి మీదికెలి మోదీ గవర్నమెంట్ మొత్తం ఝూటా వాగ్దానాలు' అంటూ విమర్శలు గుప్పించారు. మహిళలకు రూ. 2500 ఇస్తున్నట్టు చెప్పారని, మరి జగిత్యాలలో ఎవరికైనా వచ్చాయా? అని బీఆర్ఎస్



వస్తుంటే రోడ్డుపొంట చూసిన ఎక్కడికుప్పలు అక్కడే ఉన్నయ్. రూ.500 బోనస్ వడ్లకు వచ్చిందా? బోనస్ బోగస్ అయ్యిందా? అంటూ విమర్శించారు.'కల్యాణలక్ష్మి పథకంలో కేసీఆర్ రూ.లక్ష ఇస్తున్నడు. మేం తులం బంగారం కూడా ఇస్తామన్నరు. ఎవరికైనా తులం బంగారం వచ్చిందా?' అని ప్రశ్నించగా రాలేదని జనం నినదించారు. 'మీరంతా అబద్ధం చెబుతున్నరు. జగిత్యాలలో రెండు తులాల వచ్చిందటకదా?' అని కేసీఆర్ అన్నారు. 'బంగారం కూడా లేదు. తులం బంగారం తుస్సుమన్నది. మొత్తానికే అరచేతిలో వైకుంఠం చూపించి.. చాలా బ్రహ్మండంగా మోసగించింది కాంగ్రెస్ ప్రభుత్వం' అంటూ మండిపడ్డారు. 'మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నయా? కరెంటు కోతలు మోపైనయా? మరి ఎక్కడికి పోయింది తొమ్మిదేళ్లు వచ్చిన కరెంటు? ఎవరి అసమర్థత ? మంచిగ వచ్చిన మంచినీళ్లు.. పట్టణంలో పేదలకు ఒక రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. పేదల ఇండ్లలో నల్లాలు పెట్టాం. అందరి ఇండ్లలో గోదావరి నీళ్లు దుంకించాం. మరి ఇప్పుడు ఈ ప్రభుత్వానికి ఏం రోగం వచ్చింది? వచ్చిన కరెంటు ఎటుపోయింది ? వచ్చిన మంచినీళ్లు ఎటుపోయినయ్ ? అంటూ నిలదీశారు.'చదువుకునే పేద విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు రూ.25లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చాం. దాన్ని కూడా బంద్‌పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ పెట్టారు. గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు దవాఖానాల పాలవుతున్నరు. మీకు చేనేత కార్మికులు పట్టది. గీత కార్మికులు పట్టది. విద్యార్థులు పట్టది. బీడీ కార్మికులు పట్టరు. కేసీఆర్ కిట్ వస్తుందా? అదీ బంద్‌పెట్టారు. సీఎంఆర్ఎఫ్ వస్తుందా? సీఎం రిలీఫ్ ఫండ్ కూడా వస్తలేదు. మరి ఇవన్నీ ఎక్కడికి మాయమైనయ్ ? ఇది ఎట్లున్నదంటే అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. స్పందించిన ప్రజలు తమకు రాలేదని సమాధానమిచ్చారు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే, తాము తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. 'మరి ఎవరికైనా తులం బంగారం వచ్చిందా?' అని ప్రశ్నించగా.. 'లేదు.. లేదు' అని ప్రజల నుంచి సమాధానం వచ్చింది. విద్యార్థులు విదేశాల్లో చదువుకొనేందుకు తాము రూ.20 లక్షల స్కాలర్‌షిప్ ఇస్తే, ఈ ప్రభుత్వం దానిని కూడా బంద్‌పెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు దవాఖానల పాలవుతున్నారని తెలిపారు.కేసీఆర్ కిట్, సీఎంఆర్ఎఫ్ వస్తున్నయా? అని కేసీఆర్ ప్రశ్నించగా, రాలేదని జనం బదులిచ్చారు. బస్సుయాత్రలో భాగంగా ఆదివారం జగిత్యాలలో నిర్వహించిన రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగమాగం చేసిందని, అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. గతంలో ఉన్న పథకాలను బంద్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగిత్యాల జిల్లాను తీసివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్‌లో బీఆర్ఎస్ గెలిస్తే జిల్లా కోసం పోరాడవచ్చని పేర్కొన్నారు. మోదీ పదేండ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికీ న్యాయం జరగలేదని విమర్శించారు. రాష్ట్రం నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనమూ జరగలేదని తెలిపారు.

# కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించింది. కర్ణాటకలోని బెళగావిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ చార్జ్ రణ్ దీప్ సుర్జేవాలా తెలిపారు. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సమక్షంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.బాధితులు వందల సంఖ్యలో ఉన్నట్లుగా తెలుస్తోందని, వారికి ఆర్థిక సాయం అందించాలని సీఎం సిద్ధ రామయ్య నిర్ణయించినట్లు సుర్జేవాలా తెలిపారు. ఆ కేసుకు సంబంధించి నిందితులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్



నేత రాహుల్ గాంధీ కూడా డిమాండ్ చేశారన్నారు. జేడీఎస్.. బీజేపీ కూటమిలో ఉన్నందునే.. వారిని రక్షించేందుకు ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశం విడిచి పారిపోకుండా ప్రజ్వల్ ను విదేశాంగ శాఖ ఎందుకు అడ్డుకులోకేపోయిందని, నిందితుడికి ఉన్న దౌత్య పాస్ పోర్టును ఎందుకు రద్దు చేయలేదని నిలదీశారు.ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మాట్లాడుతూ.. ప్రజ్వల్ ను స్వదేశానికి రప్పించేందుకు బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఇదిలా ఉంటే.. బాధితుల కోసం దర్యాప్తు సంస్థ ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎవరైనా ప్రజ్వల్ రేవణ్ణ బాధితులు ఉంటే ఆ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపినట్లు సమాచారం.

# రేవంత్, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ల మధ్య డైలాగుల వార్

మొదటిపేజీ తరువాయి..

వార్ పీక్స్‌కి చేరింది. పొలిటికల్ వార్ కాస్తా పర్సనల్ లెవెల్‌కు వెళ్లిపోయింది.ఆరు గ్యారంటీల అమలుపై కొద్ది రోజులుగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్‌ల మధ్య హాట్‌హాట్ మాటల వార్ చెలరేగుతోంది. ఆరు గ్యారంటీల అమలు%ౌ%మాటల్లోనే తప్పితే చేతల్లో లేదంటూ కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఎదురుదాడి చేస్తోంది. ఫ్రీ బస్‌లో మహిళలకు సీట్లు లేవంటూ ఎద్దేవా చేస్తోంది గులాబీ పార్టీ. మహిళలకు నెలకు రూ. 2500 ఎక్కడ ఇస్తున్నారో



చెప్పాలంటూ కాంగ్రెస్‌ను నిలదీస్తోంది. సీఎం రేవంత్, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ల మధ్య నడుస్తున్న ఈ డైలాగుల వార్ నెక్ట్స్ లెవెల్‌కు చేరింది.బీఆర్ఎస్ విమర్శల నేపథ్యంలో%ౌ% కాక రేపే కామెంట్లు చేశారు రేవంత్. తెలంగాణలో 6 గ్యారంటీల అమలుకు సంబంధించి కేటీఆర్ వ్యాఖ్యలపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు సీఎం రేవంత్. రేవంత్ కామెంట్లకు అటు నుంచి ఘాటు ట్వీట్‌తో రిప్లయ్ వచ్చింది. మహిళలకు నెలకు రూ. 2500 ఎక్కడ ఇస్తున్నారో రేవంత్ చూపించాలన్నారు కేటీఆర్. లేకుంటే రేవంత్, రాహుల్ చీర కట్టుకుంటారా అంటూ మాటకు మాట అంటించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ సోనియా జపం చేస్తున్నారంటూ ట్వీట్‌లో విమర్శలు గుప్పించారు కేటీఆర్. ఉచిత బస్సు అంటూ బిల్డప్ ఇచ్చారని, సీట్లు దొరక్క మహిళలు గొడవ పడుతున్నారన్నారు. చిల్లర మాటలు తప్పితే కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆ ట్వీట్‌లో కేటీఆర్ ఆరోపించారు.ఇక ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దగా చేసిందన్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. ఆరు గ్యారంటీలపై ఆరు నూరైనా మాటల యుద్ధం ఆపేదేలేదన్నట్లు సాగుతోంది.

# నిర్మల్ సభలో రాహుల్ పచ్చి అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి..

జనవరి నుంచి ఒక్కో మహిళకు రూ.10 వేలు, పింఛన్‌దారులకు రూ.16 వేలు, లక్షన్నర ఆడబిడ్డలకు లక్షన్నర తులాల బంగారం బాకీ ఉన్నారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చౌకీదార్ చోర్



అంటే, రేవంత్‌రెడ్డి మోదీ బడే భాయ్ అంటున్నాడని ఎద్దేవా చేశారు. అదానీకి సింగరేణి, ఇతర సంస్థలు కట్టబెట్టేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుగు నెలల్లో ఒక్కటంటే ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచినందుకు ప్రధాని మోదీని ప్రజలు పిరమైన ప్రధాని అంటున్నారని ఎద్దేవా చేశారు.

దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దమ్ముంటే హైదరాబాద్‌కు బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు.

వీటిలో రూ.14 లక్షల కోట్లు అదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారని దుయ్యబట్టారు. తాను చెప్పింది అబద్ధమైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా హైదరాబాద్‌కు ఖర్చు పెట్టలేదని విమర్శించారు. పదేండ్లలో ఎస్సార్డీపీ కింద బీఆర్ఎస్ ప్రభుత్వం 36 ప్రాజెక్టులు పూర్తి చేసిందని, కానీ మోదీ ప్రభుత్వం నారపల్లి, అంబర్‌పేట ఫ్లై ఓవర్లు కట్టలేకపోయిందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు సలీం, శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయల ట్యాక్స్ వసూలు

మొదటిపేజీ తరువాయి..

వైరల్ చేసిందని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తామన్నారు. దేశంలో పీఎఫ్ఐ సంస్థ రూపులేఖలను కూడా లేకుండా చేసింది బీజేపీయేనని, ఓవైసీలాంటి వారు ఈ దేశంలో పీఎఫ్ఐ లాంటి



సంస్థలను ప్రోత్సహిస్తే జాగ్రత్త అంటూ హెచ్చరించారు. నిజాం షుగర్స్ ఫ్యాక్టరీలను కాంగ్రెస్సే మూయించిందని గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నకిలీ వీడియో చేయించిన రేవంత్, ఢిల్లీ పోలీసులు తన వెంటబడుతున్నారంటున్నాడని, తప్పుడు పనులు చేసే వారికి ఇదే గతి పడుతుందని అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దేశంలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ముగిసిందని.. మోదీ 100 సీట్లలో గెలిచారని చెబుతూ సెంచరీ కొట్టేశారన్నారు. మూడో దశ పోలింగ్ ముగిసే నాటికి ఈ సంఖ్య 200 దాటుతుందన్నారు. తెలంగాణలో పోలింగ్ సమయానికి బీజేపీకి 250 సీట్లు పక్కాగా వస్తాయని జోస్యం చెప్పారు. తెలంగాణలో బీజేపీకి ఓట్ల శాతం పెరిగిందన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు కేంద్ర మంత్రి అమిత్ షా. సిర్పూర్ కాగజ్ నగర్లో బీజేపీ జనసభలో కాంగ్రెస్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ముగిసిందని.. మోదీ 100 సీట్లలో గెలిచారని చెబుతూ సెంచరీ కొట్టేశారన్నారు. మూడో దశ పోలింగ్ ముగిసే నాటికి ఈ సంఖ్య 200 దాటుతుందన్నారు. తెలంగాణలో పోలింగ్ సమయానికి బీజేపీకి 250 సీట్లు పక్కాగా వస్తాయని జోస్యం చెప్పారు. తెలంగాణలో బీజేపీకి ఓట్ల శాతం పెరిగిందన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలకు గాను 10 సీట్లు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో 12లక్షల కోట్లు అవినీతి జరిగిందని ఆరోపించారు.

దేశంలో ఎన్డీయే కూటమి, ఇండియా కూటమి మధ్య పోటీ జరుగుతోందన్నారు. ఓవైపు మోదీ, మరోవైపు రాహుల్ ఉన్నారన్నారు. మోదీ ఒక్కరోజు సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని తెలిపారు. సెలవులు వచ్చాయంటే రాహుల్ బ్యాంకాక్ లో సేదతీరుతారని సెటైర్లు వేశారు. ఈ పదేళ్లలో అయోధ్యలో భవ్య రామ మందిరాన్ని నిర్మించామని చెప్పారు. 70 ఏళ్ళపాటు కాంగ్రెస్ కాలయాపన చేసిందని విమర్శించారు. బాల రాముడి మందిర ప్రారంభోత్సవానికి ఖర్గే, రాహుల్ లను ఆహ్వానించామని కానీ వారు హాజరుకాలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీఎంలా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల ప్రభుత్వం అని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనతో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. ముస్లీం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అమలు కావన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఆ రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. తనపై తెలంగాణ సీఎం ఫేక్ వీడియోలను సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు.

# స్వప్రయోజనాల కోసమే రెండు పార్టీల పాకులాట

మొదటిపేజీ తరువాయి..

వచ్చానని తెలిపారు. దేశం కోసం తాను శ్రమిస్తున్న తీరును ప్రజలు చూశారని అన్నారు. నిజాయితీతో ప్రజలకు సేవలందించడం తన ధర్మమని తెలిపారు. వచ్చే ఐదేళ్ల కోసం కాకుండా పాతికేళ్ల ప్రగతి కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఓట్ల కోసం దేశంలో చిచ్చుపెట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లను సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ముస్లింలను కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని చెప్పారు. రాజకీయాలను కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకే కాకుండా..దేశ నిర్మాణానికి సాధనంగా చేసుకోవాలని సూచించారు. ఉత్తరప్రదేశ్ లోని సమాజ్ వాదీ కంచుకోట అయిన ఇటావాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం దౌరెహ్రాలో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. సభ ముగిసిన తర్వాత అయోధ్యకు వెళ్లి రామ మందిరంలో మోదీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం నిర్వహించే రోడ్ షోలో మోదీ పాల్గొననున్నారు.సుగ్రీవకోట నుంచి లతాచౌక్ వరకు మోదీ రోడ్ షో ఉంటుంది. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 75 చోట్ల స్వాగతం పలికేందుకు 100 క్వింటాళ్ల పూలతో ముస్తాబు చేశారు. మోదీ రాక కోసం అయోధ్యను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఆ తర్వాత మోదీ అయోధ్యకు రావడం ఇదే తొలిసారి.



## మూగజీవుల సేవా సంఘ సర్వసభ్య సమావేశం

రామకృష్ణాపూర్, మే 05, (ప్రజాజ్యోతి):- రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఆదివారం మూగజీవుల సేవా సంఘం వారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సేవా సంఘం ప్రెసిడెంట్ కటుకం నాగరాజు ఒక ప్రకటనలో తెలుపారు. ఈ సమావేశంలో మూగజీవులకు చేయాల్సిన సేవా కార్యక్రమాల గురించి చర్చించుకోవడం




జరిగిందని అన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం బాబురావు మాట్లాడుతూ వేసవిలో మూగజీవుల దాహం తీర్చడం కోసం రామకృష్ణపూర్ లోని వివిధ ప్రాంతాలలో మంచినీటి తొట్టెలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రాంతవాసులు కొందరు మానవత్వంతో స్పందించి జంతువులకు ఆహారాన్ని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హాజరైన రామకృష్ణపూర్ వాస్తవ్యులు శ్రీ హనుమండ్ల లింగన్న మూగజీవుల సేవా సంఘానికి తనవంతుగా ఒక సంవత్సరం పాటు సేవా కార్యక్రమాల కొరకు సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించడం జరిగిందన్నారు. మూగజీవుల సేవా సంఘం ఆధ్వర్యంలో మరిన్ని సేవలు నోరులేని జంతువుల కోసం చేయడం జరుగుతుందని సమావేశమైన సభ్యుల సమక్షంలో నిర్ణయించుకోవడం జరిగిందని జనరల్ సెక్రటరీ వేముల హరిప్రసాద్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కటుకం నాగరాజు, వేముల హరిప్రసాద్, గంధం బాబూరావు, మర్రి స్వామి, కంచర్ల శ్రీనివాస్, సంగెం శ్రీధర్, సన్నీ, మేడి సంతోష్, హనుమండ్ల లింగయ్య, నరేందర్, అవినాష్, మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలో 100 శాతం హెూమ్ ఓటింగ్

### పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ ఏ ఆర్ ఓ రాహుల్

బెల్లంపల్లి మే 5 ప్రజా జ్యోతి బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన హెూమ్ ఓటింగ్



విజయవంతమైంది. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 23 మంది 85 సంవత్సరాల పైబడిన వయసుగల వారు, మరో 20 మంది వికలాంగులు ఆదివారం తమ ఓటు హక్కును ఇంటి నుంచే వినియోగించుకున్నారు. ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి 15 వ వార్డు లో ఎం డీ అంకూస్ ఇంటికి వెళ్లి హెూమ్ ఓటింగ్ ను హెూమ్ ఓటింగ్ టీం తో వెళ్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ బెల్లంపల్లి ఏ ఆర్ వో, బి రాహుల్ పరిశీలించారు,2 వ వార్డు కన్నాల బస్తి లలో కూడా ఏ ఆర్ వో పరిశీలించారు. నియోజకవర్గంలోని బెల్లంపల్లి లో 85 సంవత్సరాల పై బడిన వారు 5, వికలాంగులు 7 మంది నిర్ణీత సమయంలో ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ,ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విఆర్వో రాహుల్ తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని తాండూర్ నెన్నెల,భీమిని, కాసిపేట వేమనపల్లి, కన్నెపల్లి, బెల్లంపల్లి మండలాల్లో హెూం ఓటింగ్ కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు. ఆయన వెంట బెల్లంపల్లి తహసిల్దార్ కేవై ప్రసాద్ ఆర్ఐ విజయలక్ష్మి తో పాటు ఓటింగ్ టీం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం

మందమర్రి , మే 05(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియా సిఈఆర్ క్లబ్ వద్ద ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం



జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలు ఎండ తీవ్రతకు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అందరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ సొసైటీకి సహకరిస్తున్న దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు నదిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, సకినాల శంకర్, ఎండీ. జావిద్ పాషా, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, మే 05, (ప్రజాజ్యోతి):- రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గద్దె రాగాడి బీమా గార్డెన్లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాల అనంతరం సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు అంతా ఒకచోట కలుసుకోవడం, చిన్న నాటి జ్ఞాపకాలులను గుర్తు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రామకృష్ణపూర్ శిశు మందిర్ ప్రధానాచార్యులు పుదారి సత్యనారాయణ, మాంచిర్యాల సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు రాజు, ఉపాధ్యాయులు తిరుపతి,రాజమణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ పాఠశాల గొప్పతనం ప్రాధాన్యత గురించి గుర్తు చేసుకోవడం జరిగింది. దేశానికి సమాజానికి ఉపయోగపడే విధంగా బ్రతకాలని తద్వారా తల్లి తండ్రులు విద్య నేర్పిన ఉపాధ్యాయుల పేరు నిలబెట్టి శిశుమందిరాల ఔన్నత్యాన్ని తెలియజేసేలా చేయలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమారు 60 మంది పాల్గొన్నారు.



## బొగ్గు గనుల వేలం చట్టం తెచ్చిన బిజెపిని ఓడించండి

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్

రామకృష్ణాపూర్, మే 05, (ప్రజాజ్యోతి): రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) యూనియన్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ షిఫ్ట్ టైమింగ్ మార్చడం వల్ల కార్మికులకు ఊరికే లాభం ఏమి ఉండదని అన్నారు. 48,50 డిగ్రీల ఎండల దాటికి మిషన్ల వేడికి తట్టుకుంటూ అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని పనిచేస్తున్న కార్మికులకు గతంలో పని గంటలు తగ్గించినట్లు పాత పద్ధతి ప్రకారం ఆదేశాలు ఇవ్వకుండా కేవలం షిఫ్ట్ ఇన్, అవుట్ టైమింగ్ మార్చడం వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఎండల వేడి నుండి కార్మికులను రక్షించాలని లేదంటే కార్మికుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని మరో మారు విజ్ఞప్తి చేస్తున్నామని,ఓసీలలో ఇస్తున్నట్లు కార్మికుల సంక్షేమం దృష్ట్యా గనుల పైన, వివిధ డిపార్ట్మెంట్ లలో సర్ఫేస్ లలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని,అదేవిధంగా రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికవాడలో డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచి వర్షానికి కార్మికుల క్వార్టర్లలోకి నీళ్లు రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త గనులకు అనుమతులు ఇవ్వకుండా వేలం పాటలు పెట్టి ప్రైవేట్ వారికి అప్పజెప్పుతూ కోల్ ఇండియా, సింగరేణి ఉనికి కోల్పోయేలా చేస్తూ, ప్రభుత్వ పరిశ్రమలలో వాటలను అమ్ముతున్నారన్నారు. కార్మికులను సమ్మె హక్కు సైతం లేకుండా చేసేలా చట్టాలను మార్చి చట్టబద్ధతలేని కోడులుగా రూపొందించిన కార్మిక




వ్యతిరేకమైన బిజెపిని ఓడించి ఇండియా కూటమి బలపరుస్తున్న పెద్దపెల్లి నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం.వంశీని గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి, వడ్లకొండ.ఐలయ్య, సీనియర్ నాయకులు అలవాల.సంజీవ్, జోరుక.వెంకటేష్, జడల.ప్రవీన్, నాగవల్లి.శ్రీధర్, ధనశెట్టి.సురేష్, లింగాల.రమేష్, అలవాల.అభిలాష్ లు పాల్గొన్నారు.

## మోడీ ని ప్రధానిగా చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

### పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాస శ్రీనివాస్

రామకృష్ణాపూర్, మే 05, (ప్రజాజ్యోతి): కేంద్రంలో నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



అన్నారు. ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్, నాగార్జున కాలనీ, ఆర్కే4 గడ్డ, రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో ఇంతవరకు చెన్నూరు నియోజకవర్గం లో ఎవరు బాగుపడింది లేదని, ఇప్పటికైనా సింగరేణి కార్మిక ప్రజలు అలోచించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి గెలిస్తే సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, బీటెక్ ఇంజనీరింగ్ కాలేజీ ఒకటి నిర్మిస్తామని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే యువకులకు కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజనీష్ జైన్, దుర్గం అశోక్, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ ఇన్చార్జి రేఖంధర్ వాణి, అందుగుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు వేముల అశోక్,ప్రధాన కార్యదర్శులు చారి, మాస్ సత్యనారాయణ, బంగారు వేణుగోపాల్, ధనుసింగ్, వైద్య శ్రీనివాస్, ఓరిగంటి సాయికృష్ణ, జి రెడ్డి, కళాధర్ రెడ్డి, పాకాల ప్రభాకర్, సంతోషం నాయక్, బద్రి సతీష్, జీడి ప్రభాకర్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి, జిల్లా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత, నాయకులు గజ్జల వెంకన్న, బద్రి శ్రీనివాస్, హనుమండ్ల శ్రీధర్, మామిడాల రాజయ్య, నాగరాజు, చంద్రమౌళి, స్రవంతి, పద్మ, శారద, కృష్ణ, వినయ్ కుమార్, అజయ్, రాజశేఖర్, తోట రవి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభకు తరలిన బాసర మండల నాయకులు

బాసర మే 5 (ప్రజా జ్యోతి ) బాసర మండలంలోని మాజీ సర్పంచులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పార్లమెంట్ ప్రచార శంఖరవన్ని ప్రారంభించిన రాహుల్ గాంధీ జన జాతర సభ కి బాసర మండల నాయకులు అధిక సంఖ్యలో సభకి తరలి వెళ్లారు. అదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు రాహుల్ గాంధీ రాకను చూసి కాంగ్రెస్ శ్రేణులు సభకి హాజరవ్వడం జరిగిందని లక్ష్మణరావు పేర్కొన్నారు, ఆయన వెంట నాయకులు ,రాహుల్ గాంధీ సభకు... బాసర మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావు,బీదరిల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఖలీల్ మల్లన్న యాదవ్, బాలరాజ్ గౌడ్, రాజు దేశాయ్ జ్ఞాని పటేల్, కిష్టా గౌడ్ కొ అప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, జిడ్డు మల్లయ్య యాదవ్,కోటారి భూమన్న,ఫసి యొద్దీన్, శాహ్నవాజ్,ఫరీద్, నర్సింగరావ్ కాంగ్రెస్ పార్టీ బాసర మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.



## జిల్లా పాలనాధికారి ని ఘనంగా స్వాగతం పలికిన భీమ్ పూర్ గ్రామస్తులు

### గ్రామస్తులు సంస్కృతి సంప్రదా యాలతో, మేళతాళాలతో స్వాగతం

### ఎడ్లబండి నడిపిన జిల్లా కలెక్టర్ .. ఎడ్లబండి పై ర్యాలీ

### భీం పూర్ మండలం లో వంద శాతం పోలింగ్ జరగాలి

### స్వీప్ లో భాగంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి) స్వీప్ కార్యక్రమం లో భాగంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు ఆదివారం భీమ్ పూర్ మండలంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కా ర్యక్రమం లో జిల్లా పాలనాధికా రి ముఖ్యఅతిథిగా




పాల్గొన్నా రు. ఈ సందర్భంగా భీంపూర్ మండల చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన గ్రామస్తులు భీం పూర్, అందర్ బంద్, జల్ కోరి, గుంజాల, బుర్కపల్లి, మార్క గూడ, మందపల్లి గ్రామస్తులు జిల్లా పాలనాధికారికి తలపాగా చుట్టి మంగళహారతులతో మేళతాళాలతో ఘనంగా స్వాగ తం పలికారు. భీంపూర్ మండ లంలో ఎడ్లబండి ఎక్కి, ఎడ్ల బండి నడుపుతూ గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. అనం తరం గ్రామస్తులతో మట్లాడుతూ మే 13 న సోమవారం రోజూ పండుగ వాతావరణం లో పోలింగ్ జరగాలని మండ లంలో వంద శాతం ఓటు హ క్కు ను వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ ఐదు సంవత్సరా ల కొకసారి వచ్చే ఎన్నికలను అందరూ వినియోగించు కోవా లని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందు వలన పోలింగ్ సమయాన్ని పెంచడం



జరిగిందని, ఉదయం 7.00 గంటల నుండి సాయం త్రం 6.00 గంటల వరకు ఉం టుందని , ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని అన్నారు. బిఎల్ఓ ల ద్వారా ఇంటింటింటికి ఓటరు స్లిప్పులు పంచడం జరుగుతుందని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల లో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ర్యాంప్, షామియానా, చైర్స్, త్రాగు నీ రు, టాయిలెట్స్, తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్థులు గ్రామాల్లో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీ సుకురాగా సానుకూలంగా స్పం దించి పరిష్కరిస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ ఓ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో సత్యనారాయణ, సంబంధిత అధికారులు , గ్రామ పెద్దలు, గ్రా మ స్థులు , తదితరులు పాల్గొ న్నారు.

## పార్లమెంటులో తెలంగాణ గళం విప్పేది బిఆర్ఎస్ పార్టీ కే సాధ్యం

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి) పార్లమెంట్ లో తెలంగాణా గళం వినబడాలంటే కేవలం బీ.ఆర్.ఎస్ తోనే సాధ్యమని మాజీ మంత్రి జోగురామన్న స్ప ష్టం చేశారు. జై తెలంగాణ అనే నినాదాన్ని సైతం పలకలేని కాంగ్రెస్, బీజేపీ నేతలు రాష్ట్ర ప్రయోజనాలను ఎలా కాపాడ తారని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జైనథ్ మండల కేంద్రంలో ఆది వారం నిర్వహించిన భారి రోడ్ షో లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన నేతలకు డప్పు చప్పుల్ల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ళ గుండా రోడ్ షో నిర్వ హించి పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారి మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భారి ఎత్తున తరలివచ్చిన జనాలను ఉద్దేశించి ప్రసంగి స్తూ ప్రభుత్వాల విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన బీజేపీ పార్టీ ప్రా థమిక సభ్యత్వం లేని నేతకు టికెట్ ఇచ్చిందని, ఓ ఉపాధ్యా యురాలికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. సరైన నాయకత్వం లేకనే బీ ఆర్ఎస్ నుండి వెళ్ళిన మూడు రోజులకే బీజేపీ అభ్యర్థికి టికెట్ కేటాయించారని మండిపడ్డారు. గతంలోనూ మంత్రిగా పని చేసి న గోడం నగేష్ జిల్లా అభివృద్ధి కి చేసిందేమీ లేదని ధ్వజమెత్తా రు. తెలంగాణ ఆత్మ గౌరవం



నిలబడాలంటే కేవలం బీఆర్ ఎస్ తోనే సాధ్యమని పునరు ద్ఘాటించారు. జై తెలంగాణ నినాదం చేయడానికి కూడా ఇష్టపడని కాంగ్రెస్, బీజేపీ నేతలు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేసేదేమీ ఉండదని, ఢిల్లీ పాలకుల చేతిలో కీలు బొమ్మ లుగా మారారని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలతోనే అభివృ ద్ధి సాధ్యమని స్పష్టం చేసిన ఆయన. ప్రతి విషయానికి ఢిల్లీ కి వెళ్ళే నేతలతో ప్రభుత్వాలు ఎలా నడుస్తాయని ప్రశ్నించా రు. రానున్న పార్లమెంట్ ఎన్నిక ల్లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థిని భారి మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులూ గోవర్ధన్, లింగ రెడ్డి, రోకండ్ల రమేష్, యాసం నర్సింగ్ రావు తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికై గోమాసను ఆశీర్వదించండి

### - దూట రాజ్ కుమార్, బీజేపీ మండల నాయకుడు

ప్రజాజ్యోతి మే 05(చెన్నూరు) నియోజకవర్గంలో వివేక్ కుటుంబ పాలనకు స్వస్తి పలికి నియోజకవర్గ అభివృద్ధికై బీజేపీ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన గోమాస శ్రీనివాస్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని జైపూర్ మండల బీజేపీ నాయకుడు దూట రాజ్ కుమార్ జైపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ అన్నారు. వివేక్ తమ ఆస్తులు కాపాడుకోవడం కోసమే పదవుల కోసం పాకులాడుతున్నాడని, ఇప్పుడు కూడా తన కొడుకును ఎంపీగా గెలిపించుకోవడం కోసం



నియోజకవర్గాన్ని గాలికి వదిలేసాడని, అలాంటి వారికి మళ్ళీ అధికారం కట్టబెడితే వారు హైదరాబాదుకు పరిమితం అవడమే కానీ నియోజకవర్గంలో ఒరిగేది ఏమీ ఉండదని కావున ప్రతీ ఒక్కరూ ఓటు వేసేముందు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమే మరోసారి వచ్చేందుకు ప్రజలంతా ఏకం కావాలని అందుకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న దళిత బిడ్డ గోమాస శ్రీనివాస్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని రాజ్ కుమార్ అభ్యర్థించాడు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

నేరడిగొండ మే 5 (ప్రజా జ్యోతి) మండలంలోని వడూర్ గ్రామంలో గత 15 రోజులుగా జరుగుతున్న వడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య



అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలిరాం జాదవ్ పాల్గొని మాట్లాడుతూ, గెలుపు ఓటములు సహజమాని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని,క్రీడలతో స్నేహ భావం పెంపొందడమే కాకుండా, నైపుణ్యం గల క్రీడాకారులు ప్రపంచానికి పరిచయం కావడం జరుగుతుందని , గ్రామాలలో ఇలాంటి క్రీడలను గ్రామస్తులు ప్రోత్సహించడం శుభపరిణామంగ . పేర్కొన్నారు గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు మెమొంటోలను నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు ప్రమోద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రం సక్కు గెలుపే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రచారం

నేరడిగొండ మే 5(ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల్ల ప్రచారాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు ఎంపీపీ రాథోడ్ సజన్ ఆధ్వర్యంలో, ఆదివారం మండలంలోని,



వాగ్దారి, వెంకటాపూర్, మాదాపూర్, కుంటల, చిన్న బుగ్గారం గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపే ధ్యేయంగా ముమ్మర ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించి మళ్లీ బిఆర్ఎస్ కి పట్టం కట్టాలని ఓటర్లకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సయ్యద్ జహీర్,మదన్ సింగ్, లక్ష్మణ్, రాథోడ్ సురేందర్,వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి , గులాబ్ సింగ్, రతన్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి,వినేష్, విశాల్ దిప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీ తో గెలిపించండి

### తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ ప్రతినిధి మే 5 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారి బృందంతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ పలువురు మహిళలను, యువతను, వృద్ధులను కలిసి కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్ర మేనిఫెస్టో అంశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టిన



నాటినుండి అధిక ధరల పెరుగుదల, జీఎస్టీ బాదుడు, నోట్లరద్దు వంటి చర్యలతో, పెట్రోల్ డీజిల్, వంట గ్యాసు ధరలను ఆకాశానికి అంటేలా సామాన్యుడి నడ్డి విరుస్తోందన్నారు. కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రంలో ఈ మారు రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సుగుణక్క లాంటి ప్రశ్నించే నాయకురాలు కావాలని అన్నారు. ప్రతీ ఒక్కరు చేతిగుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, లింగన్న,దూరవ నాని, కొరటి ప్రభాకర్, నాగరాజు, కుంరేయ్ విష్ణును రంజిత్, తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతుకగా భరత్ ప్రసాద్ ను గెలిపించండి

### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నారెడ్ల శేఖర్ రెడ్డి

కల్వకుర్తి ,మే 5 (ప్రజా జ్యోతి) :
ప్రశ్నించే గొంతుకగా ఆదరించి బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను గెలిపించుకుందామని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్




రెడ్డి పేర్కొన్నారు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని 109వ బూత్ 11వ వార్డులో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు కొరకు ఇంటింటికి తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలలో దేశం కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీని మూడోసారి దేశ ప్రధానిగా చేయాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు శివాజీ, తందితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు

దేవరకద్ర, మే 5 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అడ్డాకుల మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం



తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు వెంకట్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటా సౌభాగ్యం

### మల్లు రవికి మద్దతుగా మార్చాల గ్రామంలో ఇంటింటా ప్రచారం

కల్వకుర్తి, మే 5( ప్రజా జ్యోతి) :
ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సౌభాగ్యం సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తలసాని శ్రీధర్ రెడ్డి నిజాముద్దీన్ అన్నారు



ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో డాక్టర్ మల్లు రవి ఎంపీ అభ్యర్థి కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాంచ్ నయా గ్యారెంటీలు అమలు అవుతాయని ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఈ ఎంపీ ఎన్నికల్లో మల్లు రవికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషి రెడ్డి, దస్తగిరి, రామ్ రెడ్డి, తాండ్ర వెంకటయ్య, ఆదిరాల యాదయ్య, మేకల పాండు, కసిరెడ్డి మల్లారెడ్డి, దున్న రవి, నరసింహారెడ్డి, ఆలేటి కిరణ్ కుమార్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, మేకల కుమార్, స్వామి, శశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 8 న జరిగే మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

### కేటీఆర్ హెలిప్యాడ్ స్థల పరిశీలన

కల్వకుర్తి, మే 5 (ప్రజా జ్యోతి) :
మాజీ మంత్రి కేటిఆర్ పర్యటనకు కల్వకుర్తి లో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు..మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లు కేటీఆర్ పర్యటన హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుస్తమని ఆయన పేర్కొన్నారు.అబద్దాల హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చరమ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన పేర్కొన్నారు. పల్లెల్లో బి ఆర్ఎస్ పార్టీ కి ఆదరణ పెరుగుతుందని వారన్నారు.అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయిందనీ మాజీ ఎంఎల్ఏ జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.ఈ నెల 8. న కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్ హాల్ జరిగే కేటీఆర్ పర్యటన బహిరంగ సభ ను విజయ వంతం చేయాలని జైపాల్ యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం,వైజ్ ఎంపీపీ కొందూరు గోవర్ధన్,మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్ నాయకులు మనోహర్ రెడ్డి,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఎన్నికలను బహిష్కరించనున్న 4 వార్డు ఎదిర ప్రజలు

మహబూబ్ నగర్ మే 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ఈ నెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలను మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిదిలోని నాలుగవ వార్డు ఎదిర ప్రజలు భాష్కరించనున్నారు. అమర రాజా బ్యాటరీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి అమరరాజా బ్యాటరీ కంపెనీ ఇక్కడి నుండి తరిమి వేయడానికి దాదాపు 51 రోజులుగా నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతున్నామని, గతంలో రాజ్వీర్ కలర్ డయింగ్ ప్లాంట్ నుండి భూమి, నీరు, గాలి కాలుష్యమై దాదాపుగా 20 సంవత్సరాలు నాన రోగాలకు, అనర్థాలకు గురి అయ్యాము కాబట్టి ఇప్పుడు ఈ కాలుష్యాన్ని వెదజల్లే అమర రాజా బ్యాటరీ పరిశ్రమ ఇక్కడి నుండి తరిమివేయాలని ఏదిర కౌన్సిలర్ యాదమ్మ హనుమంతు ఆన్నారు. ప్రజలందరి సమస్య నా సమస్య ప్రజల కోసం ముందుండి ఈ సమస్య తీరేంతవరకు పోరాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఐటీ కారిడార్ నుంచి బ్యాటరి కంపెనీ ఎత్తివేసే వరకు మా నిరాహార దీక్ష కొనసాగుతూ భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ, బలోపేతం చేస్తూ కార్యక్రమాలు చేపడతామని మాజీ కౌన్సిలర్ శివశంకర్ గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు,పెద్దలు, యువకులు తెలపడం జరిగింది.అలాగే ఎంపీ ఎలక్షన్స్ ఎదిర నాలుగో వార్డు నుండి స్వచ్ఛందంగా ఎవరు కూడా ఓటు వేయకూడదని తీర్మానం చేసుకోవడం జరిగింది. మా సమస్యను తీర్చే వరకు కూడా ఈ పోరాటం ఆగదని అమరరాజ బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద హనుమంతు, ఎల్.రాములు, జి.రాములు, జంగయ్య, శ్రీనాథ శర్మ, కోట్ల వెంకటయ్య, సుధా



నర్సింహులు హాకీం, అల్లి ఎల్లయ్య, చిన్నకృష్ణ, వెంకటేష్, నవకాంత్ రెడ్డి బచ్చన్న, అలీ శేఖర్, కృష్ణయ్య, అమర్నాథ్ రెడ్డి, ముయ్యల సత్యం భానుచందర్, అజీజ్, శ్రీనివాస్ రెడ్డి, టి.నాగరాజు, అశోక్, శివకుమార్, ఆంజనేయులు, వెంకట రాఘవ శ్రీనివాస్, మోహన్, చర్ల వెంకటయ్య, శ్రీకాంత్, కురువ బాలయ్య, ముయ్యల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ గెలవాలి ప్రశ్నించే గొంతుక కావాలి

### రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి
### ప్రచారంలో దూసుకుపోతున్న టిఆర్ఎస్ శ్రేణులు

కల్వకుర్తి, మే5( ప్రజా జ్యోతి) :
తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని హామీలు ఆచరణలోకి రావాలంటే ప్రశ్నించే గొంతుక భారాస పార్టీ అభ్యర్థి ఆర్ఎస్



ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం మార్చాల గ్రామంలో స్థానిక ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమలుకునోచుకొని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితిలో ఉందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని 10 సంవత్సరాల భారాస ప్రభుత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లిందని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు,నీళ్ల కష్టాలు మళ్లీ మొదలయ్యాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత హామీలు అమలు అవుతాయని మరొకసారి నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారని, కావున ప్రజలు వారి మాయమాటలను ఓటుతో తిప్పి కొట్టాలని ప్రజలకు సూచించారు. మోసపూరితమైన హామీలు ఇచ్చి పబ్బం గడుపుతున్న కాంగ్రెస్,బిజెపి పార్టీల తీరును ఎప్పటికప్పుడు ఎండగడుతూ హామీలను అమలుపరిచే విధంగా ప్రశ్నించే గొంతుకైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి డొక్కా లింగం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, తాజుద్దీన్, వెంకటయ్య ఆంజనేయులు, విజయ్, రమేష్, శివయ్య, టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు కిషోర్ యువ నాయకులు డొక్క మల్లేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరిన అమరేందర్ రెడ్డి

### అమరేందర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 05 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి అధ్యక్ష పదవికి మరియు బిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని రాయచూర్ రోడ్డులో గల వట్టం రవి కన్వెన్షన్ హాల్లో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి సమక్షంలో అమరేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి అమరేందర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మఖ్తల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేకపోయిందని నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ లేక ప్రజలు తీర ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనతో మఖ్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవబోతుందని అందుకే నేను కూడా ఇకనుంచి ప్రజాసేవే పరమావధిగా మఖ్తల్ అభివృద్ధిలో భాగమవ్వాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారుడు,మాజీ ఎంపీ ఏపీ



జితేందర్ రెడ్డి ఆహ్వానించడంతో మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నా రాజకీయ భవిష్యత్తుకి భరోసా కల్పించడం సంతోషంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ పార్టీలో తన అధ్యక్ష పదవికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించండి...కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి

### -మన్నె శ్రీనివాస్ రెడ్డి సతీమణి గీతారెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 05 (ప్రజా జ్యోతి):
బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి గెలిపించాలని దీంతో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని మన్నె



గీతారెడ్డి పిలుపునిచ్చారు ఓటర్లను కోరుతూ ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని గుడిగండ్ల,జక్లేర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేశారు.
ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల విస్మరించిందని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు ఇంటింటి ప్రచారం లో భాగంగా గుడిగండ్ల గ్రామంలో ప్రత్యేకంగా రొట్టెలు కొడుతూ మహిళలను ఆపరాధిస్తూ పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు



అదేవిధంగా టిప్ పాయింట్ దగ్గర పలువురు కార్యకర్తలకు టి అందరికీ పోస్టు ఓటర్లను ఆకర్షించారు ఈ కార్యక్రమంలో మఖ్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి బండారి ఆనంద్ సందపురం అశోక్ కుమార్ గౌడ్ గుడిగండ్ల టిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి సూర్యనారాయణ ప్రతాపరెడ్డి మోహన్ మాజీ సర్పంచ్ హనుమంతు అనిల్ బోయ తిరుపతయ్య వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పాత్రలు చాలా విశిష్టమైనవి

మహబూబ్ నగర్ మే 5 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మట్టి పాత్రలు చాలా విశిష్టమైనవి, ఆరోగ్య ప్రయోజనాలు కాపాడేవని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కుమ్మరి వాడిలో ఆది వారం సాయంత్రం 2000 మట్టి కుండలను మహబూబ్ నగర్ పట్టణం లోని పేదలు జీవిస్తున్న ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నవీన యుగంలో కులవృత్తులు మరుగున పడిపోతున్నాయి అని, కులవృత్తులు కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది సంవత్సరాలుగా కొన్ని కోట్ల మంది వారి వారి కులవృత్తులను



నమ్ముకుని జీవనాన్ని సాగిస్తున్నారని, గ్రామాలలో నివసించే వారు వ్యవసాయం చేస్తుంటే, వారికి వివిధ కులవృత్తులు చేసేవారు వారికి కావలసిన వస్తువులను తయారు చేసి అందించేవారు అని, పంట చేతికి వచ్చిన తర్వాత వారి పనికి సరిపడా ధాన్యం అందించేవారు అని గుర్తు చేశారు. ఊర్లలో నే కాదు పట్టణాల్లో సైతం ఈ కులవృత్తులను నమ్ముకుని చాలామంది జీవనం సాగిస్తున్నారని అన్నారు. అందుకే ఉడుతా భక్తి గా కులవృత్తులు మరుగున పడకుండా వారికి చేయూత అందించే కార్యక్రమం లో భాగంగా మట్టి కుండలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పింగాణీ పాత్రలు, ప్లాస్టిక్ పాత్రలు ఇలా రకరకాల పాత్రలు వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి అని ముఖ్యంగా క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు కూడా మనకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ పాత్రలు వందల సంవత్సరాల కాలమైనా అవి మట్టిలో కలిసిపోయే అవకాశం లేదని, అందుకే మట్టి పాత్రలు వాడుకుందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, కులవృత్తులను రక్షించుకుందాం అనే నినాదంతో ముందుకు వస్తున్నాం అని ఆయన అన్నారు. ఎన్నికల సమయం కాబట్టి ఎక్కువగా ప్రచారం చేయలేకపోయామని, ఎన్నికలు పూర్తయ్యేవరకు ఆగుదామంటే ఎండాకాలం ముగుస్తుంది కాబట్టి ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఏడాది ఇంకా ఎక్కువ మంది సహకారం తో మట్టి పాత్రలు వాడకాన్ని ప్రాచుర్యం లోకి తీసుకుని వద్దామని, మన చుట్టూ ఉన్న పేద కుటుంబానికి కనీసం రెండు మూడు మట్టి పాత్రలు ఉచితంగా అందిస్తే కనీసం 50% అయినా పర్యావరణాన్ని రక్షించిన వాళ్ళము అవుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాగప్ప, అచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే ఇంటింటా సౌభాగ్యం

### మల్లు రవికి మద్దతుగా మార్చాల గ్రామంలో ఇంటింటా ప్రచారం

కల్వకుర్తి, మే 5( ప్రజా జ్యోతి) :
ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సౌభాగ్యం సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తలసాని శ్రీధర్ రెడ్డి నిజాముద్దీన్ అన్నారు ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో డాక్టర్ మల్లు రవి ఎంపీ అభ్యర్థి కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాంచ్ నయా గ్యారెంటీలు అమలు అవుతాయని ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఈ ఎంపీ ఎన్నికల్లో మల్లు



రవికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషి రెడ్డి, దస్తగిరి, రామ్ రెడ్డి, తాండ్ర వెంకటయ్య, ఆదిరాల యాదయ్య, మేకల పాండు, కసిరెడ్డి మల్లారెడ్డి, దున్న రవి, నరసింహారెడ్డి, ఆలేటి కిరణ్ కుమార్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, మేకల కుమార్, స్వామి, శశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేసి అరుణమ్మను గెలిపించండి

దేవరకద్ర, మే 5 (ప్రజా జ్యోతి) రానున్న పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి డీ.కే అరుణమ్మను గెలిపించాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి కోరారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో బిజెపి



కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి హయాంలో దేశంలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

## మద్దూర్లో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో భారీ చేరికలు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే05:
నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని మాజీ సర్పంచులు కార్యకర్తలు ఆదివారం రోజు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మద్దూరు మాజీ సర్పంచ్ అరుణ వెంకట్ రాములు గౌడ్,హన్మ



నాయక్ తాండా మాజీ సర్పంచ్ రాజునాయక్ వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి రఘుపతి రెడ్డి,సంజీవ్ కుమార్,బాబు స్వామి,అశోక్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

దేవరకద్ర, మే 5 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో



భాగంగా ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి చౌరస్తా దగ్గర ఆదివారం సాయంత్రం నిర్వహించిన సభకు అడ్డాకుల మండలంలోని చిన్న మునగాల చెడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనకయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, ఉమేష్ కుమార్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆనందాల వేడుకలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**భూపాలపల్లి బ్యూరో మే 5 (ప్రజా జ్యోతి) :** మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అందాల వేడుకల నిర్వహించారు. 34 ఏండ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న 1989-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకున్నారు.ఆనాటి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు.నేడు బాధ్యతాయుతమైన పౌరులుగా ఆనాటి గురువులను గౌరవించుకున్నారు.గతం ఎప్పుడు మధుర జ్ఞాపకమని, ఇన్నాళ్లైన తర్వాత ఆత్మీయంగా కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని,పూర్వ విద్యార్థుల్లో నేను ఒకడిగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని,కుటుంబ సామాజిక సంబంధాలు,స్నేహ బంధాలు మరింత బలోపేతం అవుతాయని గురువులు అన్నారు.జీవితంలో స్థిరపడిన తర్వాత మమ్మల్ని ఆహ్వానించడం,మళ్లీ కలుసుకోవడం గురు శిష్యులుగా ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు తన్నీరు అంకమ్మ ,విశ్రాంత విద్యాధికారి అమీద్, ఆరెందల అంకన్న ,సిరిపురం రాజేశ్వర్ రావు తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎస్.ఐ చర్చి పాస్టర్ కు నిత్యవసర సరుకులు పంపిణీ



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మే 5.** ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి పాస్టర్ కనక రత్నం గండ్ర వెంకట రమణారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ చర్చి పాస్టర్ కు 50 kg బియ్యం నిత్యవసర సరుకులు అందించినారు.ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యముగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల ఆపద,సంపద అన్ని సందర్భము ము వారికి అండగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.గండ్ర వెంకట రమణారెడ్డి గారికి ప్రజలు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ టౌన్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, బి.అర్.ఎస్ జిల్లా యూత్ నాయకులు దేవర ముత్తు, గమళ్ళా ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

***టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్**

**మొగుళ్లపల్లి ఏప్రిల్ 05ప్రజాజ్యోతి:** తన కలంతోని..ప్రజల గలాన్ని ప్రపంచానికి చాటే..నిస్వార్థ సేవకులు జర్నలిస్టులని.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం అని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్ అన్నారు. శనివారం మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి-మొగుళ్ళపల్లి గ్రామాల మధ్యన గల శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి యూనియన్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ మాట్లాడారు. ఎండనక, వాననక నిరంతరం ప్రజా సమస్యలపై స్పందించే జర్నలిస్టులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని, వార్తలు సేకరించే క్రమంలో దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరించేలా చట్టం తీసుకురావాలని, జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని, అక్రిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిలో భాగంగా ప్రమాదాలు సంభవించిన జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడకుండా ఉండేందుకు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, 55 సంవత్సరాలు పైబడి ఉన్న జర్నలిస్టులకు పింఛన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.



# పకడ్బందీగా ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా**



**భూపాలపల్లి బ్యూరో మే 5 (ప్రజా జ్యోతి) :** ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈ వి ఎమ్ కమిషనింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈ వి ఎమ్ ను, వి వి ప్యాట్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని,ఏ ఒక్క చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చేపట్టాలని తెలిపారు.బియూ లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ సక్రమంగా అమర్చాలని, అలాగే కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్ లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ స్టేషన్ నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి సీల్ వేయాలని అన్నారు.ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సిసి కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, గుర్తింపు కార్డులు లేకపోతే కమిషనింగ్ కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించొద్దని ఆయన స్పష్టం చేశారు.5వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసిన తదుపరి ఆన్లైన్ లో నమోదులు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతా

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 05ప్రజాజ్యోతి:** చిన్న పేపర్, పెద్ద పేపర్ అనే తేడా లేకుండా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధ సంఘమైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సమాజ సేవయే..తన ఊపిరిగా భావించే జర్నలిస్టులు అనేక సమస్యలతో తల్లడిల్లుతున్నారని, వార్తలు సేకరించే క్రమంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొంటున్నారని, దాడులు సైతం జరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులు చేసే వ్యక్తులను కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కలం వృత్తినే నమ్ముకుని జీవన పోరాటాన్ని సాగిస్తున్న జర్నలిస్టులు అర్థాకలితో అలమటిస్తున్నారని, ప్రజాసేవయే పరమావధిగా భావించే జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి..వాటిని పరిష్కరించే దిశలో కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన గల శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) యూనియన్ జర్నలిస్టులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యల ఆదేశాల మేరకు వేముల మహేందర్ గౌడ్ ను టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టుగా, నిరంతరం తన కలంతో ప్రజా గలాన్ని వినిపించే మహేందర్ గౌడ్ సేవలను వినియోగించుకోవాలనే రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ మంద జగన్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి రవీందర్ గౌడ్, మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు..టి డబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం సురేష్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి..టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల భద్రయ్య, మురహరి మనోజ్, పాత్రికేయులు వేముల కిరణ్ గౌడ్, చెక్క శ్రీధర్, తంగళ్ళపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మే 5.** శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల జంగేడు 1998- 99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సిల్వర్ జూబ్లీ లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ వివేకానంద లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిశారు. సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా వివిధ రంగాలలో స్థిరపడి చిన్ననాటి మిత్రులను కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవరు ఏ రంగాలలో స్థిరపడ్డారు వారి యోగ క్షేమాలను మంచి చెడులను ఒకరికొకరు పంచుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. మన జీవితంలో ఎన్నో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రుని స్నేహం ఎప్పటికీ మరువలేనిధని అన్నారు.ఏ రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి స్నేహితుల అంతా కలిసి ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరూ ఒక తాటిపై ఉండి ఒకరికొకరు సహకరించుకోని స్నేహ విలువను నిరూపించాలని అన్నారు. అనంతరం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు మరియు వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు



*కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి:** పేదల పెన్నిధిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుని ఆపదొస్తే అండగా ఉండే భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ జడ్పిటిసి జోరుక సదయ్య లు కేక్ కట్ చేసి, సీట్లను పంపిణీ చేశారు.
అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన గండ్ర వెంకట రమణారెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, అభివృద్ధి అంటేనే గండ్ర వెంకట రమణారెడ్డి గుర్తుకు వచ్చేలా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఎవరినైనా ఆప్యాయంగా పలకరించే సున్నితమైన మనసు కలిగిన గండ్ర వెంకట రమణారెడ్డి ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండి ప్రజలకు మరిన్ని సేవలు చేసే యోగ్యం కల్పించాలని ఆ దేవున్ని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షులు దానబోయిన రాములు, బిఆర్ఎస్ నాయకులు పిన్నింటి వెంకటరావు, ముడు పు రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు , గండ్ర అభిమానులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం,మే 5. ప్రజాజ్యోతి:** ఆదివారం మండలములోని ఉట్లపల్లి పోలారం గ్రామాలలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరారు.ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు,యువతకు 30 లక్షల ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేస్తుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా, లింగమల్ల శారద దుర్గయ్య మండల ప్రచార కమిటీ కన్వీనర్ నజీర్ ఖాన్ మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తి రాజయ్య ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు ములుగుపల్లి ఎంపిటిసి పుట్టపాక రాధ రాజయ్య పోలారం మాజీ సర్పంచ్ వేల్పుల సరిత తిరుపతి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీందర్ అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ సదానందం శంకర్ జనార్ధన్,వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం



**రేగొండ ప్రజా జ్యోతి మే 5:** రేగొండ మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విన్నపల్లి పాపన్న పాల్గొన్నారు. ఈనెల 13వ తారీకున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ని మెజారిటీతో గెలిపించాలని వారు సభ్యులను కోరినారు. ఈ నెల 8వ తారీఖున వరంగల్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలపాలని కోరినారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ సర్వోత్తమ రెడ్డి మెతుకుపల్లి బుచ్చిరెడ్డి గన్ రెడ్డి లింగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు బండి శ్రీను జాలిగాపు రాజయ్య సయ్యద్ గారి సామల సంతోష్ సమ్మిరెడ్డి మల్లయ్య చెవుల రాజు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ పై పట్టుబడ్డ నగదు

*** సీఐ రాజేశ్వరరావు**



**కాళేశ్వరం మే05(ప్రజాజ్యోతి):** కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ పై ఆదివారం రోజున ఉదయం మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు మరియు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా నగదు రూపాయలు.294300 నగదు పట్టుబడ్డాయని సీఐ పేర్కొన్నారు సిరించ నుండి కాళేశ్వరం వస్తున్న టాటా ఏస్ వాహనం లో ఈ నగదు దొరకడంతో పోలీస్ లు అప్రమత్తం అయ్యారు ఈ నగదు అంబటిపల్లి గ్రామానికీ చెందిన అంజి అనే వ్యక్తి దగ్గర దొరకడంతో నగదును పోలీసు అధికారులు మరియు ఎస్ ఎస్ టి . సిబ్బంది స్వాధీన పరుచుకున్నారు ఎన్నికలవేళ నగదు పట్టు బడడంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు ఈ కార్యక్రమంలో మహదేవపూరు సిఐ రాజేశ్వరరావు తో పాటు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాచకునికి ఆంజనేయ స్వామి భక్తుల సపర్యలు



**కేసముద్రం, మే 05(ప్రజా జ్యోతి):** కేసముద్రం రైల్వేస్టేషన్ ప్రాంతంలో యాచకునికి ఆదివారం ఆంజనేయ స్వామి భక్తులు సపర్యలు చేశారు. మాసిపోయిన బట్టలతో గడ్డం, జుట్టు అపరిశుభ్రంగా యాచకుడు ఉండడంతో ఆంజనేయ స్వాములు స్పందించారు. సమీపంలోని క్షౌరకుడిని పిలిపించి వెంట్రుకలు శుభ్రం చేయించి, కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తిని అనుసరిస్తూ యాచకునికి సేవలందించినట్లు తెలిపారు. ఆంజనేయ స్వామి ఈ సేవ చేసేందుకు మాకు అవకాశం కల్పించినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు ధరావత్ భీమా నాయక్, పానుగంటి సుధాకర్, లాల్ సింగ్ నాయక్, ఇమ్మడి సంజీవ, శ్రీహర్ష, రణేష్ నాయక్, సంజయ్, సుధీష్ రెడ్డి పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో హస్తం జోరు ప్రచారం....

**ఎల్కతుర్తి, మే5(ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్ ఆధ్వర్యంలో వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి సింగిల్విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ హాజరై ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొన్నం ప్రభాకర్ బలపరిచిన వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్ మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు ప్రజాస్వామ్యతంగా పాలన సాగించే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం ఇచ్చిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకుందామని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్తురు లింగయ్య, గూడెం లింగయ్య, చిప్ప నాగరాజు,గూడెం రాజయ్య,వెల్తురు చిరంజీవి,కమల్, గూడెం వినయ్, గూడెం దినేష్,మూల మొగిలి,బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి మే 5 (ప్రజా జ్యోతి)
కాంగ్రెసతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ తో పాటు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఈ ప్రాంత బిడ్డ చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామంలో అందరి కలిసికట్టుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, జిల్లా నాయకులు కిషన్ రావు,రేతినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, యమగాని బిక్షం,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులు యాకయ్య, మాజీ వార్డు సభ్యులు చిటుపాక శ్రీనివాస్, కిరణ్, చిర్ర నరేష్, ఏర్పుల మహేష్, పుల్లూరు సాగర్ తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో బిజెపి, మిత్రపక్షాలను ఓడించాలి.

ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి):
మోడీ హిందుత్వ ఆశిస్తూ విధానాలను తిప్పి కొడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజు, దారా భాస్కర్ లు పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలేరు పట్టణంలోని పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు సంతాప సూచికంగా మౌనం పాటించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అన్నారు. నేషనల్ మ్యానిటైజేషన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సమస్యలకు దారి దత్తం చేస్తూ దేశ సంపదను అప్పనంగా




అప్ప చేస్తుందని అన్నారు. దేశ ప్రజల మధ్య కుల, మత, ప్రాంతాల మధ్య వైరుధ్యాలను సృష్టిస్తూ ప్రజలను విభజిస్తుందని విమర్శించారు. హిందూ ఫాసిస్టు విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్మికులు పాలకవర్గ పార్టీలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల సిద్దులు, భూష శ్రీశైలం, దత్తారపు నరేష్, విజయ్, ప్రశాంత్, మారుజోడు సిద్దేశ్వర్, న్యూ డెమొక్రసీ నాయకులు బిక్షపతి, కల్లెపు అదవయ్య, ఇక్కిరి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంటు అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ ను వెంటనే అరెస్టు చేయాలి.

ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి): మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన బిజెపి పార్లమెంటు అభ్యర్థి ప్రజ్వల్ రేవంత్ వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు గారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటకలోని హాసన్ నియోజకవర్గానికి చెందిన పార్లమెంటు సభ్యుడు ప్రజ్వల్ రేవణ్ణ ను సెక్స్ స్కాండల్ కి వ్యతిరేకంగా ఈరోజు ఆలేరు నియోజకవర్గంలోని ఇక్కుర్తి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెక్స్ కుంభకోణంలో కూరుకుపోయిన ప్రజ్వల్ రేవణ్ ను వెంటనే అరెస్టు చేయాలని, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ నుండి తప్పించాలని అన్నారు. మహిళలను లైంగికంగా వేధించి మహిళల గౌరవాన్ని ఉల్లంగించడమే కాకుండా మహిళలను లైంగికంగా వేధిస్తున్న వీడియోలు ఫోటోలు ఈ మధ్యలో భారత దేశంలో చెక్కర్లు కొడుతున్నాయని, ఈ సంఘటనలో 300 మందికి కంటే ఎక్కువ మహిళా బాధితులు ఉన్నారన్నారు. బిజెపి ప్రధాని మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి దుర్మార్గులను దోషులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అన్నారు. తండ్రి కొడుకుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని, వారిపై చర్యలు తీసుకొని పక్షంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, సునంద, స్వప్న, శైలజ, భాగ్యమ్మ ఎంపిటిసి సిద్ధి లక్ష్మి, జి స్వప్న, శైలజ, జయమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి

తుంగతుర్తి మే 5 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగులుతూనే ఉంది. ఇటీవల తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆదివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు ఇచ్చిన హామీలు నెరవేర్చని బీజేపీ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో కొత్త, పాత అనే



తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకుల కిషన్ రావు, రేతినేని శ్రీనివాసరావు, గుడ్ల వెంకన్న,తుంగతుర్తి మండల పాటు ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ చందా వెంకన్న, వార్డు సభ్యులు కోతి యాకయ్య, అందే పరుశురాం, చింతకుంట్ల పరమేష్,శ్రీను నగేష్ నిమ్మల రామచంద్రు మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కనిపించని ఎన్నికల హడావుడి...

నిడమానూరు,మే05(ప్రజాజ్యోతి):
లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న ఇప్పటివరకు పల్లెల్లో ఎన్నికల హడావిడి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, స్థానికంగా ఉన్న నాయకులు ఎవరూ కూడా ప్రచారం పట్ల అంతగా ఆసక్తి చూపినట్లు కనబడటం లేదు. ఎంపీ అభ్యర్థులుగా అధికార కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, బీజేపీ నుంచి శానంపూడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గం ప్రచారంలో ప్రధాన పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిమినహ మిగితా అభ్యర్థులు ఎవరు ప్రచారంలో దూసుకెళ్ళడం లేదు. పట్టణ మండల కేంద్రాల్లో సమీక్షా సమావేశాలు, ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికీ ప్రచారం ప్రారంభం కాకపోవడం, గ్రామాల్లో ఎన్నికల వాడీ వేడి ఉండకపోవడంతో ఎన్నికల జరుగుతున్నాయా. లేవా అన్నట్టు ప్రశాంత వాతావరణం ఉంది. ఇక ఉన్న ఈ కొద్ది రోజుల్లోనైనా నేతలు గ్రామాల్లో ప్రచారం చేస్తారో లేదో చూడాలి మరి. వెరసి ఇటు అన్ని పార్టీ శ్రేణుల్లో, గ్రామ స్థాయి నాయకుల్లో పెద్దగా ఎన్నికల పట్ల ఆసక్తి కనిపించడటం లేదు. మార్చి 22న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అనుములలో జన జాతర సభ నిర్వహించి కాంగ్రెష్ శ్రేణులలో ఉత్సాహం నింపినా, నాయకులు గ్రామాల్లో ప్రచారం నిర్వహించడంలో ఉత్సాహం చూపడం లేదు. వివిధ పార్టీల ముఖ్య నాయకులు గ్రామాల్లో జాతర మహోత్సవాలు, శుభకార్యాల్లో పాల్గొనడం. పరఖాశించడంతోనే ప్రచారాన్ని సరిపెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున కోమటిరెడ్డి బ్రదర్స్ రోడ్డు , భవనాల శాఖ ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాజగోపాల్




రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,నల్లమాధ పద్మావతి ఉత్తమ్ దంపతులు సైతం సభలు,ముఖ్య కార్యకర్తల సమావేశాలు ముమ్మరం గా నిర్వహిస్తున్నారు .బీఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ తరుపున ముఖ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహిస్తున్నారు .తప్ప ప్రచారం సభలు ఏర్పాటు చేయడం లేదు. బీజేపీ నుంచి ఇప్పటికి ఎలాంటి ప్రచార ఆర్భాటం లేదు. ప్రముఖ పార్టీల ప్రచార రథాలతో ప్రచారం చేస్తునే తప్ప ఇప్పటి వరకు గ్రామ స్థాయి నాయకులు సైతం ఇంటింటా తిరిగి ప్రచారం చేసిన దాఖలాలు లేవు. దీంతో ప్రజల్లో అసలు ఎలక్షన్లు లేవా అనే అనుమానం తలెత్తుతున్నట్లుగా ఉంది. ఈసారి ఎన్నికల తీరు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మండలాల్లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయగా, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఇప్పటి వరకు కనీసం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించకపోవడం గమనార్హం. కనీసం మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులైన ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తారా లేక ఉపాధి హామీ కూలీలకు ప్రచారం చేసి సరిపెట్టుకుంటారా, ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రామాల్లో ఇకనైన ఎన్నికల వాడీ వేడి కనిపిస్తుందా.. వేచి చూడాలి మరి.

# కిరణ్ కుమార్ రెడ్డి నాలుగు లక్షల భారీ మెజారిటీతో గెలుపు ఖాయం

**-మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**-కాంగ్రెస్ శ్రేణులతో జనసంద్రంగా మారిన నాంపల్లి**
**-ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేస్తాం**
**-కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు**
**-కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



నాంపల్లి, మే,05(ప్రజా జ్యోతి)
:భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నాలుగు లక్షల భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి జనగర్జన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణము ర్యాంప్ ఏర్పాటు చేయగా ర్యాంపు వేదిక పైకి కార్నర్ మీటింగ్ కు వస్తుండగా ప్రజలు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజ్ గోపాల్ రెడ్డి ప్రసంగించారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కెసిఆర్ మునుగోడు నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడంతోనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మునుగోడు గడ్డమీద ఒక యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ప్రభుత్వం దిగి వచ్చిందని, తెలంగాణ ప్రజలు భారతదేశ చరిత్రలో ఎటువంటి, ఎక్కడ జరగని యుద్ధం తన రాజీనామాతో మునుగోడులో ఉప ఎన్నిక జరిగిందన్నారు. తన రాజీనామతో ప్రభుత్వం దిగి వచ్చి రూ.500 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్ గోపాల్ రెడ్డి ని 40 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించారని అందుకు మీకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానం సీఎం రేవంత్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజ్ గోపాల్ రెడ్డికి అప్పజెప్పిందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించండి.. మునుగోడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత రాజగోపాల్ రెడ్డి ది అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి రైతులకు సాగునీరు అందిస్తానన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం తన జీవితం అంకితం చేస్తానన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఆపే సత్తా ఎవరికైనా ఉందా అని అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి 4లక్షల భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డలు డిగ్రీలు, ఫీజులు చేసి ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారని, అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కెసిఆర్ కారణమని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లక్షల కోట్లు అప్పు చేసి మన నెత్తిన పెట్టారని ధ్వజమెత్తారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండి 900 కోట్లు అప్పయితే కెసిఆర్ ఇంటికొక ఉద్యోగం,డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన ప్రజల కోసం వాళ్ళ ఆలోచన కమిషన్ల కోసం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్నర్ సమావేశము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు కోలాటాలు,బోనాలు ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మండల సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి రాజు, రాష్ట్ర నాయకులు శీలం జగన్మోహన్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు పానగంటి వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకటయ్య, జగన్,కిరణ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మండల్ కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## ఉద్యమాల సారథి ఎండి జహంగీర్ ఎంపీగా గెలిపించాలని సిపిఎం నాయకుల ప్రచారం.

ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి):

ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేసిన సారధి ఎండి జహంగీర్ ను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఆదివారం ఆలేరు మండలంలోని గుండ్లగూడెం, శ్రీనివాసపురం, శివ లాల్ తండా గ్రామాలలో సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల రథసారధి, పేదల పెన్నిధి, నిరంతర కృషివలుడు ఎండి జహంగీర్ ను పార్లమెంటు సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్మికులు, కర్షకులు పేదల కోసం పాటుపడే ఎండి జహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసే నాయకుడు చట్టసభలకు పంపితే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాడని, ఎన్నికలలో మతోన్మాదం, డబ్బుతో కూడిన రాజకీయ నాయకులను ఎన్నికలలో ఎన్నుకుంటే వారి వ్యాపారాలు, కుటుంబ పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తారని, అవకాశవాదులను ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి, యువజన, మేధావులు, ప్రజాతంత్ర వాదులు అవకాశవాదులకు బుద్ధి చెప్పి ప్రజా సమస్యల కోసం పరిష్కారం చేసే నాయకుడిని ఎన్నుకోవాలని, సిపిఎం పార్టీ అభ్యర్థికి ఈ ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు జూకంటి పౌలు, మిట్ట శంకరయ్య, మేకల బాలరాజు, సదానందం, చౌడబోయిన యాదగిరి, ఐలయ్య, ఈదునూరి కృష్ణయ్య, ఉపేంద్ర, లక్ష్మి, రమణమ్మ, పోచమ్మ, సుగుణ, చిలకమ్మ, దానమ్మ, అండాలు, లక్ష్మి, రాములమ్మ, శ్రీను, అంజయ్య, ఉప్పలమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కొనసాగుతున్న కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల ప్రచారం.

**ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహేష్.**

ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తియస్సు ఆదివారం ఆలేర్ పట్టణంలోని 182వ పోలింగ్ బూత్ పరిధిలో ప్రచారం కొనసాగించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు ఆలేర్ పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుకే ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మహేష్, గడ్డం విజయలక్ష్మి, కాసుల భాస్కర్, వికాస్ తదితరులున్నారు.

## ఆలేరు మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం.

**ఎన్నికల ప్రచారంలో మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి.**

ఆలేరు, మే 5,(ప్రజాజ్యోతి):
భువనగిరి పార్లమెంటు స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి యేసు ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఏసి



రెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్ల గూడెం పరిధిలోని శివలాల్ తండాలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్ గుర్తు కారు కే ఓటు వేయాలని ఓటర్లకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేతావత్ జయరాం నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కేతావత్ సుందర్ నాయక్, మాజీ ఉపసర్పంచులు రవీందర్ నాయక్, రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి కేతావత్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు భాషా నాయక్, బాలు నాయక్, గజ్జల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల బిడ్డ బూర నర్సయ్య ను గెలిపించాలి

నాంపల్లి, మే,05(ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ...బడుగు బలహీన వర్గాల బిడ్డ నర్సయ్య గౌడ్ అని పేద ప్రజల పక్షాన నిలబడే వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశం మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే విశ్వగురు భారత్ గా



నిలుస్తుందని అన్నారు. దేశంలో సబ్బండవర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీకె బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, దూదిమెట్ల సత్యం, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, కుందారపు లక్ష్మయ్య, పంగ ఈశ్వర్, జెర్రిపోతుల శ్రీధర్, మేకల శ్రీకాంత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు.

ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి): ఇంటర్నేషనల్ వైన్ షాప్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలో ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్, ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ల ఆధ్వర్యంలో స్థానిక పద్మజ మెడికల్ హాలు ముందు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు గార్లపాటి శ్రీనివాస్, ప్రొద్దుటూరు రమేష్, సముద్రాల శ్రీధర్, సముద్రాల వేణు, తోట ప్రశాంత్, ప్రొద్దుటూరు మల్లికార్జున్, విశ్వనాథం, బేల్దే సంతోష్, బచ్చు మణికంఠ, ఎర్రం బాలచందర్ తదితరులు ఉన్నారు.



## బీజేపీలో చేరిన ఎంపీటీసీ



మాక్లూర్, ప్రజాజ్యోతి,మే 5 మాక్లూర్ మండలం మదన్ పల్లి ఎంపీటీసీ గోవురి ఒడ్డేన్న బీజేపి పార్టీలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అధ్వర్యంలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఒడ్డేన్న మాట్లాడుతూ బీజేపి లోకి తిరిగి మళ్ళీ జాయిన్ అవ్వడం సంతోషంగా ఉందన్నారు.బీజేపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కొనియాడారు.ఎంపీటీసీ వెంట పలువురు బీజేపి పార్టీలో చేరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



సిరికొండ, మే 05 (ప్రజా జ్యోతి) మండలంలోని సర్పల్లి తాండ గ్రామపంచాయతీ పరిధిలో గల వడ్డెర కాలనికి చెందిన వడ్డె లతిక ను తన భర్త గౌరారం గ్రామానికి చెందిన సంపంగి మహేందర్ 28 ఇంటికి తీసుకువెళ్లడానికి ఆదివారం వస్తుండగా 12 గంటల సమయంలో దర్పల్లి దాటిన తర్వాత ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం రోడ్డు ప్రక్కనే గల చెట్టును ఢీకొట్టడంతో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందాడని,కేసు నమోదు చేసుకొని శవ పంచనామ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తలించి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై జి.రమేష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు




బాల్కొండ, ప్రజా జ్యోతి బాల్కొండ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పుప్పాల విద్యాసాగర్,మాజీ ఉప సర్పంచ్,దివాన్ వెంకటేష్, గడ్డం రవి, నగేష్,అనిల్, లింగం,నవీన్,సుశాంత్,నరేష్,సయ్యద్ ముజీబ్. ఎం ఐ ఎం పార్టీ నుండి మొహమ్మద్ సోహెల్,సయ్యద్ సహాబుద్దీన్, నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, ఇంఛార్జి గుండేటి మోహన్ రెడ్డి,యూనిస్, కుందారం శ్రీనివాస్, ఇమ్రాన్, నవీన్, విక్కీ, వినీష్, సతీష్,మల్లేష్,రాజేశ్వర్, పురుషోత్తం,సంతోష్, అయూబ్,అశోక్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 5.. మండలం తడకపల్లి గ్రామం ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి టెంపుల్ దగ్గర దర్శించుకొని డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలోత్ నొసిలాల్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజారెడ్డి, సదర్ నాయక్, గణేష్ నాయక్, మైసమ్మ చెరువు విలేజ్ ప్రెసిడెంట్ మాలోత్ మహేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్,సోషల్ మీడియా మెగావత్ సురేష్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ మదన్ నాయక్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు, ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### ప్రచారంలో దూసుకుపోతున్న ఎంఆర్పీఎస్ నాయకులు

– అందరినీ సమానంగా చూసే పార్టీ బీజేపీ

– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5..కామారెడ్డి జిల్లాలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు



సత్తి గారి లక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీకి ఓట్లు వేయాలని ప్రచారంలో దూసుకు పోతున్నారు. శనివారం మాచారెడ్డి మండలంలో జహీరాబాద్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ తో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం దోమకొండ మండలంలోని గొట్టిముక్కుల ( సీతారాంపూర్ ), లింగుపల్లి గ్రామాలలో కార్యకర్తలతో దళితవాడలకు వెళ్లి ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిని, మతాన్ని సమానంగా చూసే పార్టీ బిజెపి పార్టీ అని అందరికీ సమన్యాయం జరగాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు.

### టేక్రియల్‌లో కాంగ్రెస్, తెలంగాణ

## జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. ఆదివారం కామారెడ్డి పట్టణం 13 వ వార్డు లో (టెక్రియల్) లో కాంగ్రెస్ తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చిందని ఇప్పుడు కేంద్రం ఇచ్చిన హామీలను అమలులోకి తీసుకోస్తామని ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి నిజ్జన్న రమేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్ నేత కాంగ్రెస్ నాయకులు రావిపాటిల్, రాజేష్, శ్రీకాంత్ (పండు),మనోహర్, బాబు, ఆంజనేయులు, నాగరాజు పోచయ్య నాగరాజు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పలు కుల సంఘ సభ్యులు

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. ఆదివారం జంగంపల్లి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘానికి చెందిన సుమారు 40 మంది మరియు మున్నూరు కాపు సంఘానికి చెందిన సుమారు 20 మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన జంగంపల్లి గ్రామ గంగపుత్ర మున్నూరు కాపు సంఘ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

### మాచారెడ్డి బీఆర్ఎస్ పార్టీ

## మండల యువజన విభాగ మండల అధ్యక్షుడుగా బాదావత్ లష్కర్ నాయక్

– నియామక పత్రాన్ని అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అనేక కేసులు పెట్టిన మడమ తిప్పకుండా ఉద్యమం చేసిన నాయకుడిగా గుర్తించి మండల స్థాయిలో యువజన విభాగంలో మండల అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా లష్కర్ నాయక్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కి మరియు ఎంపీపీ సురేష్ కి జెడ్పిటిసి రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాలచంద్రం, ఎంపీటీసీ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. నాపై నమ్మకంతో ఇచ్చిన పోస్టుకు న్యాయం చేస్తానని యువకులకు చైతన్యం కలిగించి. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీకి తోడుండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలపై ఉద్యమం చేసి ప్రజలకు అందే వరకు పోరాటం చేస్తానని తెలుపడం జరిగింది.

### ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం

## సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

– 83 యూనిట్ల రక్త సేకరణ



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో సమాజ సేవకులు, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తశిబిరం విజయవంతం అయింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జైళ్లశాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం 82 మంది రక్తదాతలు రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని,కామారెడ్డి రక్తదాతల సమూహం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకోవడం అభినందనీయమన్నారు.2007 నుంచి 20 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడమే కాకుండా,యువతలో రక్తదాన ఆవశ్యకతను తెలియజేస్తూ,సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరినీ అభినందించడం జరిగింది.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ బాలు,చింతల లక్ష్మిపతి లకు తలసేమియా సికిల్ సెల్ సొసైటీ అవార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలు,డాక్టర్ వేదప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ,కిరణ్,శ్రీకాంత్ రెడ్డి,రంగ కిషన్,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,నవీన్,నరేందర్,రాజా గౌడ్,సాయి లు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

– అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఆదివారం గాంధారి మండలంలోని గుర్జల్, బ్రాహ్మణపల్లి, గాంధారి లలో కొనుగోలు కేంద్రాలను ,గాంధారి లో పంచ కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, కేంద్రాల్లో వసతులు, డబ్బు చెల్లింపుపట్ల రైతులను ఆరా తీయగా వసతులు బాగున్నాయని , కొనుగోలు జరిగిన మూడు రోజులలోగా డబ్బులు మా ఖాతాలో పడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రాలలో రైతులకు నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. రాబోయే మూడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున కేంద్ర నిర్వాహకులు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి పొద్దు పోయాక కూడా ధాన్యం కొనుగోలు చేస్తూ ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా వెంటనే ధాన్యం అన్ లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపే విధంగా మానిటరింగ్ చేస్తూ వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి 48 గంటలలోగా రైతులఖాతాలో డబ్బులు జమచేసేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు హమాలీలను ఎక్కువ సంఖ్యలో పెట్టుకొని మిల్లులకు లారీలు వచ్చిన వెంటనే అన్ లోడ్ చేసుకొని ట్రక్ షీట్ జారీ చేయాలన్నారు 2023= 24 ఖరీఫ్ కు సంబంధించిన సి ఎం ఆర్ బియ్యాన్ని మిల్లు సామర్థ్యం మేరకు మరాడించి నిర్దేశించిన గడువులోగా భారత ఆహార సంస్థకు చేరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల డిప్యూటీ తహసీదారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేట మండలంలో బీజేపీలో భారీగా చేరికలు



రాజంపేట ప్రజాజ్యోతి మే 5 :- రాజంపేట మండల కేంద్రానికి చెందిన 21మంది యువకులు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బి బి పాటిల్ ఆద్వర్యంలో కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై, అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని దేశం అభివృద్ధి చెందాలంటే అది బిజెపి తోటి సాధ్యమని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి బి బి పటేల్ ను అధిక మెజారిటీ గెలిపించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కార్యదర్శులు మండలంలోని వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుకి సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) మే 5. బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఈ మధ్యే కాంగ్రెస్ పార్టీ లో చేరగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలియాస్ మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు పార్టీ నాయకులతో మాట్లాడుతూ కొత్త పాత అని లేకుండా అందరిని కలుపుకొని రాబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్లలో భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రొడ్డ రాజు, బాబూ, శ్రీకాంత్ రెడ్డి, స్వామి, రంజిత్ కుమార్, మహేశ్, దయానంద్ గౌడ్, లింగం, దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో కొనసాగుతున్న ఇంటింటా ఎన్నికల ప్రచారం



కామారెడ్డి జిల్లా దోమకొండ , 5 మే ( ప్రజా జ్యోతి). దోమకొండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు బూతు లెవల్లో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగింది . రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని ఓటర్లకు ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంతోనె అభివృద్ధి పేదలకు ప్రజా సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యం అందుకే జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ కాంగ్రెస్ గుర్తుచేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్యకర్తలు ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, పథకాల అమలు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో వేలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు క్లుప్తంగా వివరించారు. కరపత్రాలను ఓటరుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ ఎంపీపీ కోట సదానంద, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, కోఆప్షన్ సభ్యులుషమ్మీ, నాయకులు బోడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్గోండ గ్రామ బీఆర్ఎస్

## నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



రాజంపేట ప్రజాజ్యోతి మే 5:- ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం ఆర్గోండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బస్వరెడ్డి, సీనియర్ నాయకులు కుమ్మరి పెంటయ్య, మరియు మాల సంఘానికి చెందిన సభ్యులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకార్షితులై, ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడం చూసి పార్టీలో చేరామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సల్మాన్,యూత్ జెనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు భాస్కర్, మండల సెక్రటరీ చౌదరి రాజు, సీనియర్ నాయకులు శివయ్య, శ్యామయ్య, యవజన నాయకులు ఎర్ర విక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ (ఎం)

– పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్బాస్




కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 5.లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా సీపీఐ(ఎం) కృతనిశ్చయంతో పనిచేస్తుందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్ అన్నారు. బీజేపీని ఓడించడానికి ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ కీ ఎన్నికల్లో సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన అబ్బాస్ మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో దేశానికి ఒరిగిందేమీలేదని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు కొలువులు, కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంలో విఫలమైందని, ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. కొత్త పరిశ్రమలను నెలకొల్పలేదన్నారు. మత కలహాలు, కుల కొట్లాటలు తప్పా బీజేపీకి చేసిందేమీ లేదని. ఈ పదేండ్ల పాలన వీటి చుట్టే తిరిగిందని విమర్శించారు. మోడీ చెబుతున్న సబ్కా వికాస్ ఎక్కడా కనిపించడం లేదని ఇప్పటికీ 5 లక్షల గ్రామాలకు తాగునీటి సరఫరా లేదని గుర్తుచేశారు. అటవీ హక్కుల చట్టంతో గిరిజనులు బతకలేని పరిస్థితి తీసుకొచ్చిందని తెలిపారు. తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి చేయని బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే బీజేపీకి వివిధ రాష్ట్రాల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయిందని రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. దేశంలో 400 సీట్లు కాదు కదా, కనీసం సగం సీట్లు కూడా ఆ పార్టీకి రావని పేర్కొన్నారు. వామపక్షాలు బలపడటం ప్రజాస్వామ్యానికి రక్ష అని, రానున్న పార్లమెంటు ఎన్నికలో రెండు అంకెల స్థానాలు గెలిచి లోక్ సభ అడుగుపెడుతామని ధీమా వ్యక్తం చేశారు. జహిరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షెట్కర్ , తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. సురేష్ షెట్కర్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సురేష్ షెట్కర్ కు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ తో పాటు జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, ప్రభు,పోషెట్టి,మద్సుద్ ఆలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం జీవితంలో భాగామవ్వాలి

* మన జీవన విధానంలో సనాతన ధర్మం ఒక భాగమవ్వలని
* జన జాగరణ మంచ్ తెలంగాణా ప్రాంత భాద్యులు నల్లా చక్రవర్థుల రామకృష్ణ పేర్కొన్నారు



**జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని రాం మందిర్ లో సనాతన ధర్మం - మన కర్తవ్యం అన్న అంశం పై జహీరాబాద్ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు కు నల్లా చక్రవర్థుల రామకృష్ణ ప్రధాన వక్త గా హాజరై ప్రశాంగించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సేవా సంఘమ్, బ్రాహ్మణ సేవా సమాజ్ ల అధ్యక్షులు శంకర్ రావు కుల్కర్ణి, రాజ్ కుమార్ దేశపాండే లు, ప్రముఖ వైద్యులు సురేష్ కుల్కర్ణి, బాబురావు జోషి లు పాల్గొన్నారు. వీరితో పాటు పుణీత్ దీక్షితులు,సురేష్ జోషి, మహిళా నాయకురాళ్లు ప్రభావతి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రధాన వక్త రామకృష్ణ మాట్లాడుతూ సనాతన ధర్మం విషయంలో అపోహలు ఏర్పరిచే విధంగా పలువురు రాజకీయ వివాదాలు సృష్టిస్తున్నారని, హిందూ మతంలో చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. సామాజిక సమరసత, ప్రకృతి పరి రక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటివి ఉన్నాయని ఈ దిశగా ప్రజలు చైతన్య వంతులు కావాలన్నారు. పౌర ధర్మం పాటించాలని, భారతీయత, హిందూ ధర్మం వేరు వేరని స్పష్టం చేశారు. పిల్లల్లో చిన్నప్పుడు నుండే దైవ భక్తి కలిగించాలని, సంస్కారం నేర్పాలని, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు ఉండేలా, క్రమశిక్షణ పాటించేలా తల్లి తండ్రులు తమ పిల్లలను పెంచాలని వివరించారు.

# బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కి భారీ మెజారిటీతో గెలిపిద్దాం

* పాలింకర్ సంతోష్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



**జహీరాబాద్, మే 05( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ ప్రధాన కార్యదర్శి పాలింకర్ సంతోష్ ఆధ్వర్యంలో జహీరాబాద్ టౌన్ హమాలి కాలనీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. జహీరాబాద్ పట్టణ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి కోరడం జరిగింది..భారత దేశాన్ని విశ్వ గురువుగా చేసే సత్తా గలిగిన నాయకుడు నరేంద్ర మోడీ అని ప్రపంచ దేశాలు సైతం భారత్ ని చూసి గర్వపడుతున్నదని అలాంటి నాయకత్వం నరేంద్ర మోడీ బల పరిచిన జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ని గెలిపించాలని ప్రతి ఒక్కరికి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుదీర్ బండారి, శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు అప్పం శ్రావణ్, జమల్ కృష్ణ కాంత్, కృష్ణారెడ్డి, బీజేవైఎం జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రిషబ్, అర్చన శారద, కుంచారం శోభారాణి, వీ కుసుం, సుచిత్ర దత్, సోను దత్, సోషల్ మీడియా సంతోష్, డప్పు విజయ్, సాయి విలాస్, మురళి, అశోక్, మహేష్, పి పవన్ ,తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

-మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 5:** కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో డబుల్ బెడ్ రూమ్ లో ఇస్తానని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి వస్తాయని తెలిపారు. బీసీ బిడ్డ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి నీలం మధు ముదిరాజ్ గెలిపించాలని కోరారు. ప్రజల కోసం ప్రతిక్షణం తపించే హృదయం నీలం మధు ముదిరాజ్ అని తెలిపారు. ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. బిసి నాయకులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించేలా నీళ్ల మధు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, సున్నం సతీష్, శివాంజనేయులు గ్రామ అధ్యక్షులు సత్యం గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, రాములు రవి మాసుల శేఖర్ ఆనంద్ తదితరులున్నారు.

# నీలం మధును ఆరు గ్యారంటీ లే గెలిపిస్తాయి

* ఆదరణ చూడలేకనే ప్రతిపక్షాల ఆరోపణ
* మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్
* గడపగడపకు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం



**కొల్చారం ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఆరోపించారు. ఆదివారం నాడు మండలంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగోడు, జ లాల్పూర్,పోతిరెడ్డిపల్లి తండాలలో గడపగడప లకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టారు .ముందుగా కొంగోడు గ్రామంలో పెద్దమ్మ, మల్లన్న ఆలయంల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్బంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశంలో బాంబులు మొత మొదలవుతుందని భాజపా ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.హామీ ఇచ్చిన ఆ రు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను కోరారు.వారి నుంచి మంచి స్పందన రావడం మహిళలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల సుముఖంగా ఉన్నట్టు తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఆదిక్యం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారం లో సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి, కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,గంప లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ స్వామి, లక్ష్మయ్య,కొంగోడు బూత్ ఎన్ రోలర్ సాలే యాదగిరి, కొంగోడు మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య,చిన్నరాయన, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ బండి మల్లేశం, సంగయ్యపేట మాజీ సర్పంచ్ బద్య,అంసానిపల్లి మాజీ ఎంపీటీసీ నారాయణ, రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పల్లి చందు, రాజు, ఆగంగౌడ్,ఏసురాజు, పి ఎస్ పల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, సత్యనారాయ ణ,నాగరాజు, పోతిరెడ్డిపల్లి తాండ ఇంచార్జ్ డి రవీందర్, సుధాకర్,ప్రవీణ్, అంసన్పల్లి గ్రామం నుండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల నర్సింలు, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ ఆది నాగేశ్వరరావు. హంసన్పల్లి పిసిఎస్ చైర్మన్ మన్నె రాములు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో కొంగోడు గ్రామం ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం కొంగోడు పిఎసి చైర్మన్ కృపాకర్ రెడ్డి కి కండువా కప్పి మండల పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్ పార్టీలకు ఆహ్వానించారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



**చిన్నకోడూర్, మే 5(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినఆరుగ్యారంటీలకు ,మేనిఫెస్టోకు ఆకర్షితులైమండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి సుమారుగా 70 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మీసంమహేందర్ ,మీసం నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఆకర్షితులై ,ఆరు గ్యారంటీలు అమలు పై ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో పార్టీలో చేరుతున్నారన్నారు.కాంగ్రెస్ పేదల పార్టీ అని, రైతుల సంక్షేమమే పార్టీ ఎజెండా అని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మె జారిటీతో గెలిపించి,అలాగే రాహుల్ గాంధీని ప్రధాని అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.పార్టీ లో చేరినవారు వార్డ్ మెంబర్ నర్సింగ్ రెడ్డి చెంద్రా రెడ్డి ,బాసకనుకవ్వ ,నాయకులూ రైతు బందు కమిటీ మెంబర్ పట్నం కనకయ్య ,మోహిన్ రెడ్డి ,భూపతిరెడ్డి ,ధర్మా రెడ్డి ,చెంద్రారెడ్డి ,తిరుపతి ,రాజిరెడ్డి ,సంపంగి పోచయ్య ,పట్నంబాలయ్య ,సంపత్ రెడ్డి ,సంపత్ ,కావ్య ,నాగవ్వ ,వనిత ,లావణ్య ,కనకవ్వ,ఈకార్యక్రమంలో నాయకులూ మండల కార్యదర్శి కోరిమి రాజు ,యూత్ కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ ,ఎస్సి సెల్ మాజీ మండల అధ్యక్షులు నాముండ్ల వినోద్ ,గుడిమల్ల మల్లేశం లు పాల్గొన్నారు.

# కారే రావాలి... సారే గెలవాలి



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరు పల్లి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే ఉమ్మడి మెదక్ జిల్లాలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తొలి గ్రామం మంగోల్ అని ఎఫ్డీసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కొండపాక మండల వైస్ ఎంపీపీ దేవీ రవీందర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామంలో మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 420 హామీలు ఇచ్చారని అందులో ఏ ఒక్కటి కూడా అమలులోకి రాలేదని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంగోల్ గ్రామం బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీనిచ్చిందని తెలిపారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెట్ల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఈ రోజు అభివృద్ధికి అడ్రస్ గా ఈ ప్రాంతం ఉండేదని, బీఆర్ఎస్ లో ఉంటూ వెన్నుపోటు పొడిచి పార్టీని వదిలిపోయిన వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈసారి గజ్వేల్ నియోజకవర్గంలో మంగోలు గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర్రా జైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు ఆకుల భద్రప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దమ్మకపల్లి కరుణాకర్, మంగోల్ మాజీ ఉపసర్పంచ్ సాయి బాబా , లగిశెట్టి కనకయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం పాషా, బాల్ నర్సయ్య వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**చిన్నకోడూర్ ,మే 5 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు సహకారం లక్ష ఎనబై వేల మెజార్టీతో గెలవడం ఖాయమని బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్.తోకలసిరంగనాయకపురంలోడోర్ .టుడోర్ .ప్రచారంనిర్వహించి మాట్లాడారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మెరకు వెంకట్రామిరెడ్డి గెలుపుకోసంబిఆర్ఎస్ .కార్యకర్తలం గ్రామ గ్రామానా గడప గడపన తిరుగుతు ప్రచారం చేస్తున్నామని ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని స్పందన చూస్తుంట్టే లక్ష ఎనబై వేల మెజారిటీ వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చెశారు. ఈ కార్యక్రమంలో సుంచు రమేష్, కార్తీక్ రెడ్డి, దేవయ్య, ప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నియామకం



**సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** కౌండిన్య యూత్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అందే సాయి గౌడ్ కోశాదికారిగా నేరండ్ల వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకున్నందుకు కౌండిన్య సభ్యులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.కౌండిన్య యూత్ సభ్యులకు ఏదైనా తమ వంతు సాయం చేస్తూ సంఘాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అంజి ,నరేష్ ,పరశురాములు ,సాయి, రాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**జగదేవపూర్, మే 5(ప్రజాజ్యోతి):**వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఇరవై ఐదు ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు నేమరు వేసుకుంటూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. చిన్నప్పుడు విద్యా బుద్ధులు చేప్పిన గురువులను పిలిచి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆదివారం ప్రైవేటు పంక్షన్ హాల్ లో ఒకే చోట కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డి, పీజీ హేచ్ఎం సుగుణాకర్, రిటైర్డ్ హేచ్ఎం హన్మంతరెడ్డి, మల్లయ్య, పూర్వ విద్యార్థులు బాల ఓజయ్య, గుర్రం శ్రీకాంత్, కరుణాకర్ రెడ్డి, సిద్దులు, జోన్న శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ్, ఐలయ్య, శివారెడ్డి, మహేందర్ రెడ్డి,ఉప్పలయ్య, ఖలీల్, శాంత, శ్రీవాణి, అప్సరా, గీతా, సునీత, భాగ్యలక్ష్మి, వెంకటేష్, చంద్రమౌళి, శారద, సునీత తదితరులు ఉన్నారు.

# వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తు పైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కాళేశ్వరం ద్వారా సాగునీరు, తాగునీరు 24 గంటల కరెంటు రైతుబంధు, రైతు బీమా పథకాలతో రైతును రాజు చేసిన టిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ కి, ఓటు వేయాలని, వృద్ధులకు, వితంతువులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు దేశంలోనే మొట్టమొదటిసారిగా పెన్షన్ ఇచ్చిన గణిత టిఆర్ఎస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లతా కృష్ణ, మల్యాల నరసింహులు, పుట్ట రాజయ్య మాజీ ఎంపిటిసి కలకుంట్ల నర్సింహులు గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి స్వామి, ఉపాధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి విద్యార్థి విభాగం నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించండి

* అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**అల్లాదుర్గం మే 05 (ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీ పల్లి , ముస్లాపూర్ ముప్పారం,గ్రామలాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, గారడి మాటలు, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఎన్నికలు వస్తే చాలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలను వంచించి అబద్ధాలు చెప్పడం ఎన్నికల తర్వాత మర్చిపోవడం కాంగ్రెస్ నైజం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మవద్దని, బిజెపి మత రాజకీయాలు చేస్తుందని ప్రజలు రెండు పార్టీలను ఓటుతో గుణపాఠం చెప్పాలని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో జైరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు నాయకులు రామా గౌడ్, మాజీ సర్పంచులు మల్లయ్య, సుభాష్, ప్రకాష్, సాయిబాబా, మోహన్, రామరాజు, తదితరులున్నారు.

# తెలంగాణ యూత్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ గా కొండాపురం రమేష్ నియామకం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 5** తెలంగాణ యూత్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ గా కౌడిపల్లి మండల కొట్టాల గ్రామనికి చెందిన కొండాపురం రమేష్ నియామకం అయ్యారు తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి నర్సాపూర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రియాజ్ అలీ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తాలూకా కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సోమన్న గారి రవీందర్ రెడ్డి రాష్ట్ర మహిళా నాయకురాలు సుహాసిని రెడ్డి శేష సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు కాంగ్రెస్ బలవతోపేదమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని మండలంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నీలం మధు గెలుపు కొరకు అలాగే రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

# బీరప్ప దేవునికి బోనాల జాతర....



**అల్లాదుర్గం మే 05 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ శివారులోని బీరప్ప దేవునికి ఆదివారం నాడు ప్రజలు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. బీరప్ప జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం చిల్వర్ గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి బోనాలను అలంకరించి తలపై పెట్టుకొని గ్రామం నుండి ప్రజలు బోనాలతో పెద్ద ఎత్తున గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా గ్రామ శివారులోని బీరప్ప దేవాలయం వరకు డోలు వాయిద్యాలతో, శివసత్తులు నృత్యాలతో ,పోతరాజుల విన్యాసాలతో బీరప్ప స్వామి గోవిందా గోవిందా అంటూ నామ స్మరనతో ఆలయం వరకు చేరుకొని ఆలయం చుట్టూరా ఐదుసార్లు ప్రదక్షిణలు చేశారు .అనంతరం తెచ్చిన బోనాలను బీరప్ప దేవునికి సమర్పించుకున్నారు .ఈ జాతర ఉత్సవాల్లో గొల్ల కురుమలు కురుమలు పెద్ద ఎత్తున ఆలయం వరకు బోనాల వెంట చేరుకొని బోనాలతో పాటు ప్రజలు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు .ఈ జాతరను తిలకించడానికి కురుమ ,గొల్ల కురుమల తో పాటు చిల్వర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాతర ఉత్సవాల్లో పాల్గొని బీరప్ప దేవునికి మొక్కులను చెల్లించుకున్నారు.

# పరామర్శ

**సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి:** అక్బరుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల ఎల్లవ్వ మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్థానిక ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ తో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థికసాయం అందజేశారు.అలాగే భూంపల్లి గ్రామానికి చెందిన బోయిని నరేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు.మెరుగైన వైద్యం తీసుకోవాలని ఏదైనా అవసరం తనవంతు సమయం అందిస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.బక్కి వెంకటయ్య తో పాటు పరామర్శించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ పర్స స్వామి నాయకులు రాచకొండ రంజిత్ దోమకొండ నరేష్ సన్నిత్ పెండ్యాల రాంచంద్రం సత్యనారాయణ తో పలువురు ఉన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

-పేదవాడి పక్షాన నిలిచేది బీఆర్ఎస్ ఆర్ సి గౌడ్

తాండూర్ మే 5 ప్రజా జ్యోతి :

చేవెళ్ళ లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించడం కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్ ప్రజలకు సూచించారు.



ఆదివారం రోజు తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడు సంతోషంగా ఉన్నాడని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ప్రజకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు శంషోదీన్, మైనారిటీ నాయకుడు హసేన్ పటేల్,మహిళాలలు తదితరులు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేద్దాం జ్ఞానేశ్వర్ ని గెలిపిద్దాం..

-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

పరిగి, మే 05: (ప్రజా జ్యోతి)

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఎన్నికల ప్రచార భాగంలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆదివారం కుల్కచర్ల మండల



కేంద్రంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల కృష్ణయ్య గౌడ్ ఎంపిటిసి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జట్టిగళ్ల వెంకటయ్య, వార్డ్ నెంబర్ లక్ష్మి వెంకటరాములు, మాజీ అధ్యక్షులు సత్య గౌడ్, నాగని బుచ్చన్న, శివని ఎల్లయ్య, లొడ్డ నరసింహులు, సాకలి కృష్ణయ్య, శివని పెద్ద నరసింహులు, కోస్గి వెంకట్, శ్రీను, తుప్పలి అరవింద్, మైనార్టీ సెల్ రుక్మాదిన్, సాకలి నారాయణ, పుల్లారెడ్డి, కాంగారి బాలు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం

-కాంగ్రెస్ నాయకుడు మల్లప్ప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

తాండూర్ మే 5 ప్రజా జ్యోతి:

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించడమే సరైన న్యాయమని కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకుడు బంటుమల్లప్ప సూచించారు. తాండూర్ పట్టణంలోని సాయిపూర్ 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంగ్ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం రూ 5 లక్షల సహాయం,రైతు రుణమాఫీ, ప్రతి కుటుంబానికి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రాంచిరెడ్డిని గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జి చెన్నయ్య,వడ్డె యాదప్ప, వడ్డె ఆనంద్, బంటు శేఖర్, కుర్వ శ్రీనివాస్, నరేష్, బంటు వెంకటప్ప, వడ్డె శేఖర్, దాసరి సాయి,తదితరులు ఉన్నారు.

## 400 మంది యువ నాయకులతో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు...

పరిగి, మే 05: (ప్రజా జ్యోతి)

గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో జరిగిన చేరికలకు రెట్టింపు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు జరుతున్నట్లు తెలుస్తుంది. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఆదివారం బీఆర్ఎస్ యువజన విభాగం నుండి 400 మంది కాంగ్రెస్ యువ నాయకులు మధు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధు గతంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగానికి నాయకత్వం వహించారని, కాంగ్రెస్ పార్టీ లో రంజిత్ రెడ్డి కి గెలుపు గురించి కృషి చేస్తు ముఖ్యంగా యువకులు, మహిళలు దాదాపు పది తండా లకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు కృష్ణ, డిసిసి కార్యదర్శి జగన్, వివిధ గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో అన్ని కష్టాలే

-ఆరు గ్యారంటీ పథకాలపై మోసం చేసిన కాంగ్రెస్

-కొండా ఓ గజినీ :మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూర్ మే 5 ప్రజా జ్యోతి:

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్ని కష్టాలే ఎదురవుతున్నాయని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి విమర్శించారు.



ఆదివారం రోజు మండలంలోని గౌతాపూర్ అల్లాపూర్,కోటబాస్పల్లి, మల్కాపూర్,జినుగుర్తి, ఉదండాపూర్ గ్రామాలలో బీఆర్ ఎస్ పార్టీ కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపు హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడంతోనే అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.తెలిసో తెలియకో మోసపోయం మరోసారి ఆ తప్పు చేయొద్దు అంటూ ప్రజలకు సూచించారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అలాగే భవిష్యత్ తరాలను ద్రుష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రతి పేదవాడికి అందాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోగానే కరెంట్ కష్టాలు, ఇంటి ఇంటికి అందించాల్సిన తాగునీరు కూడ ఇవ్వడం చేతకానిది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శలు చేశారు.

కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తే ప్రభుత్వం ఇస్తానన్న 6 గ్యారెంటీల పై నిలదీయాలని ప్రజలను కోరారు. కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఆదుకునే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ఒక్కడే అని చెప్పారు. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి వెనకాల తిరిగిన కార్యకర్తలను కూడా ఎవరిని దగ్గరకు రానియడనీ ఆయన ఒక



గజినీల ప్రవర్తిస్తాడని విమర్శించారు. కొండాను కలవాలంటే ప్రజలకు కొండంత కష్టం రాక తప్పదని చెప్పారు.తాండూరుకు రమ్మని ఎన్నిసార్లు పిలిచినా రాని రంజిత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ తో జతకట్టి కాంగ్రెస్ కండువాతో వస్తున్నాడని అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మకూడదని చెప్పారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి వృథా చేసుకోవద్దని కారు గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఐనెల్లి మాధవ్ రెడ్డి, రాజప్ప గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్,పట్లోళ్ళ రామలింగా రెడ్డి, మహిళా కన్వీనర్ శకుంతల, గౌడి వెంకటేశం, కరణ్ కోట్ ఎంపీటీసీ వసంత్,నాయకులు వెంకట్రామ్ రెడ్డి, గుర్రంపల్లి మొగులప్ప, మాజీ సర్పంచ్ నాగార్జునా, బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్, జైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, షబ్బీర్, ప్రతాప్ రెడ్డి,శంషుద్దీన్, హసేన్ పటేల్ శామప్ప, ప్రదీప్ రెడ్డి,సందీప్ రెడ్డి, అంబరీష్, చెవిటి నర్సిములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గిలో బిజెపి యువత ఇంటింటికి జోరుగా ప్రచారం..

బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి,

బషీరాబాద్ మే 05 ప్రజా జ్యోతి

భారతీయ జనతా పార్టీ బిజెపి పార్లమెంట్ ఎన్నికల్లో బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఆదివారం రోజు యువత గడప గడప తిరుగుతూ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు,ఈ సందర్భంలో కయ్యం వెంకటరెడ్డి, శ్యాంకుర్ మల్లికార్జున్, ఓబీసీ జిల్లా కార్యదర్శి తలారి నవీన్ కుమార్, మాట్లాడుతూ, భారతదేశానికి మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కాబోతున్నారు, కేంద్రం నుంచి రాష్ట్రానికి అనేక సంక్షేమ పథకాలురావడం జరిగింది, బిజెపి 2024లో మేనిఫెస్టో ప్రకారం మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ బియ్యంకొనసాగిస్తామన్నారు, స్మశాన వాటిక, రైతులకు సంవత్సరానికి మూడు టర్మలు 2000 వేయడం, ఎన్ఆర్జిఎస్ నిధులు,రైతు వేదికలు, ప్రస్తుతం 10 లక్షలు ఉన్న ముద్ర లోన్ ను 20 లక్షల పెంచబోతున్నారు, పేదలందరికి మూడు కోట్ల ఇల్లు నిర్మిస్తామని, సోలార్ పవర్ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఇళ్లకు విద్యుత్ బిల్లును జీరో చేస్తామని అన్నారు. చికిత్స కోసం 75 ఏళ్ల పైబడిన వారందరికీ ఆయుష్మాన్ భారత్ యోజనలో పథకంలో చేరుస్తామని పేర్కొన్నారు, ఇట్టి పథకాలు భారతదేశంలో ప్రతి ఒక్కరికి అందాలంటే చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కమలం పువ్వు గుర్తు మన ముద్దుబిడ్డ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపికి గెలిపిస్తే, హ్యాట్రిక్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని అవుతారు ఈ సంక్షేమ పథకాలు



మనందరికీ అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్గి బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు న్యాదిర్గ శ్రీనివాస్, రామని సంజీవరావు, అశోక్ రెడ్డి, బాకారం రవి, మధు,ప్రవీణ్, బిజెపి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

తాండూరులో పోలింగ్ కేంద్రాలు, ఫెసిలిటేషన్ విధానం పరిశీలన

-ఓటింగ్ యంత్రాలలో లోపాలు ఉంటే సరి చేయాలి

-ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా

-జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

తాండూర్ మే 5 ప్రజా జ్యోతి:

ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు చూడాలని చేవేళ్ల



పార్లమెంటరీ ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా సూచించారు . ఆదివారం రోజు తాండూర్ ఎన్నికల కేంద్ర ఎన్నికల పరిశీలకులు రాజేంద్ర కుమార్ కటారియా,వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని కందెనల్లి, యాలాల మండలంలోని రాజీవ్ కాలనీ, తాండూరు పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల వివరాలు, డబుల్ ఓటర్లపై నిఘా వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు . డబుల్ ఓటర్లు ఉంటే మీ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకుంటారని ఎన్నికల నిర్వహణ అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ వంటి అంశాలపై ఆరా తీశారు. ఎన్నికల నాటికి ప్రతి ఇంటింటికి స్లిప్పులు అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ గురించి ఆరా తీశారు. తదుపరి తాండూరు పట్టణంలోని సెయింట్ మార్క్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను సందర్శించి ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి ఆదేశాలు జారీ చేశారు.బీఎల్వోల నుంచి ఎన్నికల అధికారుల వరకు అందరూ కూడ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఆయా పరిధిలోని ఎన్నికల అధికారులు దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, చేవెళ్ళ పార్లమెంటు సహాయ రిటర్నింగ్ అధికారి,తాండూర్ ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ లు తారాసింగ్, కిషన్, డీపీఓ, ఎన్నికల పరిశీలకులు అధికారి శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గూటికి మంగులాల్ నాయక్

తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రస్థానం .. బీఆర్ఎస్ పార్టీకి రామ్ రామ్

ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిక

కొత్తూరు మే 05 (ప్రజా జ్యోతి)

తెలంగాణ కరుడు గట్టిన ఉద్యమకారుడు కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ గిరిజన ముద్దుబిడ్డ మంగులాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.గతంలో వీర్లపల్లి శంకర్ ప్రధాన అనుచరుడుగా ఉన్న సమయంలో బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేసిన సమయంలో శంకర్ వెంట అన్ని తానై ఉన్నాడు.ఆ తర్వాత మంగులాల్ నాయక్ తటస్థంగా ఉంటూ వచ్చారు.ఈ మధ్యకాలంలో ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.అయితే రాజకీయంగా పెద్దగా క్రియాశీలకంగా వ్యవహరించలేదు.తాజాగా మంగుల్ నాయక్ అనుచరులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మండల ఇంచార్జి శ్యామ్ సుంధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం.తెలంగాణ ఉద్యమకారుడిగా ఎంతో ప్రస్థానం ఉన్న మంగులాల్ నాయక్ తిరిగి కాంగ్రెస్ పార్టీకి చేరుకోవడం పట్ల ఎమ్మెల్యే శంకర్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజనుల పాత్ర తెలంగాణలో మరువలేనిదని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపు, గౌరవం లభించలేదని అన్నారు. గతంలో మంగులాల్ నాయక్



ఇంటి నిర్మాణ సమయంలో కూడా అప్పటి పాలకులు కక్షతో ఆయన ఇంటిని కూల్చివేసిన సందర్భంగా రాద్ధాంతం జరిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల మంగులాల్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు.

## పాలమూరు గెలుపు మనదే..!

మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి

కొత్తూరులో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరుల ప్రచారం

కొత్తూరు మే 05 (ప్రజా జ్యోతి)

మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్ట చేశారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో స్థానిక మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు తధ్యమని అన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందని ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు.ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని భారీ



మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ ఇది పేద మధ్యతరగతి ప్రజలకు అనువైన ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పాలన అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పూర్వ వైభవం సంతరించుకుందని కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే ప్రగతికి శాపంగా మారుతుందని శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జండగూడెం సుదర్శన్ గౌడ్,జగన్,ఎమ్మె సత్తయ్య,కమ్మరి జనార్దన్ చారి,కరోళ్ళ సురేందర్, యువ నాయకుడు నవీన్ చారి, చిలకమర్రి నరసింహ,జగన్, చింత సాయి తేజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి ఓటు వేస్తే ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకుంటాం:కొండా సంగీతా రెడ్డి

శేరిలింగంపల్లి,మే05 (ప్రజాజ్యోతి):

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైనటువంటి జీవితాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి ప్రముఖ వ్యాపారవేత్త అయిన డాక్టర్ సంగీతారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఆమె కొండాపూర్ లోని హోటల్ మినర్వా గ్రాండ్ లో జరిగిన ఆత్మీయ భేటీలో ఆమె పలువురు ఐటి నిపుణులు, యువతీ యువకులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక బిడ్డ పుట్టినప్పుడు ఎలాగైతే తాము జాగ్రత్తలు తీసుకుంటామో అదే విధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల గురించి కూడా అంతే జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచన చేశారు. ప్రధాని మోదీ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని ఆమె తెలిపారు.భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా



నిలుపుతున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధాని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొండా సంగీతారెడ్డి చెప్పారు.అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే నిద్రపోతారని.ఆయన రోజుకు దాదాపు 18 గంటలు కష్టపడతారని ఆయనలో ఒక దైవ శక్తి దాగి ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు.దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించడానికి నరేంద్రమోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంనగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మే05(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీరాంనగర్ కాలనీ సీ బ్లాక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీలో మౌలిక



సదుపాయాలను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని, భవిష్యత్తులో కూడా ఏ విధమైన సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకొని మన ప్రాంత అభివృద్ధికి సహకరించుకోవాల్సిందిగా తెలియజేశారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించాలంటూ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కరపత్రాలను పంచుతూ..ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకై విస్తృత ప్రచారాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ సీ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింహా చారీ,వైస్ ప్రెసిడెంట్ దిండీ లక్ష్మయ్య సాగర్,జనరల్ సెక్రటరీ ఈశ్వర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ రాజేందర్ గుప్త, ట్రెజరర్ శైలజ, భూపాల్ రెడ్డి,నబీ, విజయ్ రెడ్డి, నాగరాజ్, అశోక్, వైస్ ప్రెసిడెంట్ రంజిత్, రవి కిరణ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్

- మళ్లీ డ్రామాలాడి ఓట్లు దండుకునేందుకు మీ ముందుకొస్తున్నడు.
- 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన మోసాలను గుర్తు చేసుకోండి
- సోషల్ మీడియా ద్వారా సోకాల్డ్ మేధావులతో కేసీఆర్ చేయిస్తున్న ప్రచారాన్ని నమ్మకండి
- కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లించేందుకు, ఢిల్లీకి కప్పం కట్టేందుకు డబ్బులిస్తున్న కాంగ్రెస్
- 6 గ్యారంటీలను అమలు చేసేందుకు డబ్బుల్లేవనడం సిగ్గు చేటు
- రెండు పార్టీలను బొంద పెట్టండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించిన బండి సంజయ్
- మా మద్దతు మీకేనంటూ.. మోదీయే మళ్లీ ప్రధాని కావాలంటున్న వాకర్స్






**ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:** "నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్. మళ్లీ డ్రామాలాడి ఓట్లు దండుకునేందుకు మీ ముందుకొస్తున్నడు. అడ్డం పొడుగు మాటలు మాట్లాడి... అరచేతిలో వైకుంఠం చూపే హామీలతో ఊరించి ఊరించి మాట్లాడుతూ ఓట్లు దండుకునేందుకు సిద్ధమైండు. రాష్ట్ర ప్రజలకు, కరీంనగర్ ప్రజలకు విజప్తి చేసేదొక్కటే. 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన మోసాలను, పాపాలను గుర్తు చేసుకోండి. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాలను రాచిరంపాన పెట్టిన సంఘటనలను, ప్రశ్నించే గొంతులను నులిమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకోండి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు పేరుతో చేసిన మోసాన్ని స్మరించుకోండి... రెండు పార్టీలను బొందపెట్టి గుణపాఠం చెప్పండి" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ ఆదివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియానికి విచ్చేసి వాకర్స్ ను కలిశారు. మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం చేసిన క్రుషిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను కలిసేందుకు, ఫోటోలు దిగేందుకు వాకర్స్ పోటీ పడ్డారు. మళ్లీ మోదీయే ప్రధాని కావాలన్నదే తమ అభిమతమని, బీజేపీకే మద్దతిస్తామని బాహాటంగానే వాకర్స్ ప్రకటించారు. తెలంగాణ ప్రజల పక్షాన, కరీంనగర్ కోసం బండి సంజయ్ ఎన్నో పోరాటాలు చేశారని, బండి సంజయ్ ను బంపర్ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారందరికీ క్రుతజతలు తెలిపిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ ను కలిసి మోదీ ప్రభుత్వం చేసిన అభి్రవృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా చేసిన అభివృద్ధి,ఖర్చు చేసిన నిధులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నాను.వాకర్స్ అంతా మోదీకి ఓటేస్తామని, నన్ను ఎపీంగా గెలిపిస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వస్తుండటంతో..బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మళ్లీ వంచించి ఓట్లేయించుకునేందుకు కుట్రలు చేస్తున్నడు.. కొంతమంది సోకాల్డ్ మేధావులతో సోషల్ మీడియా ద్వారా కేసీఆరే బెటర్ అనేలా ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయిస్తున్నారు.ఒక్కసారి కేసీఆర్ చేసిన మోసాలను గుర్తుంచుకోండి. నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్. రైతులు పంట నష్టపోతే పరిహారం ఇవ్వని దుర్మార్గుడు కేసీఆర్. వడ్ల కుప్పలపై గుండె పగిలి చనిపోతే స్పందించలేదు. గత ఎన్నికలకు ముందు కూడా ఎకరాకు రూ.10 వేలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిండు.. ఇక్కడి రైతులను ఆదుకోకుండా పంజాబ్ పోయి అక్కడి రైతులకు పైసలిచ్చి ప్రచారం చేసుకున్నడు.. తెలంగాణను ఏటీఎంగా వాడుకున్నడు. కుటుంబానికి వేల కోట్ల రూపాయలు దోచిపెట్టిండు.. విద్యార్థుల ఆత్మహత్యలకు కారకుడైండు. నిరుద్యోగులు బతుకులతో చెలగాటమాడిండు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేయించి 30 లక్షల నిరుద్యోగుల బతుకులను రోడ్డున పడేసిండు... ప్రశ్నిస్తే లాఠీలతో కొట్టించిండు. అరెస్టులు, కేసులు, జైళ్లతో నానా గోస పెట్టిండు... చివరకు ఫోన్ ట్యాపింగ్ తో భార్యాభర్తలు ఫోన్లు కూడా మాట్లాడలేని తీసుకొచ్చిండు. చివరకు ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలివ్వకుండా విద్యార్థులను, ప్రజలను నానా గోస పెట్టిండు.. కబ్జాలు, దోపిడీ, అరాచకాలతో ప్రజల బతుకులను నాశనం చేసిండు.. ఇంకా ఏ ముఖం పెట్టుకుని కేసీఆర్ ఓట్లు అడగడానికి వస్తున్నారో సమాధానం చెప్పాలి. ఏపీకి పోయి రోజా పెట్టిన చేపల పులుసు తిని క్రిష్ణా నీటిని దోచిపెట్టిండు. ప్రజలు కేసీఆర్ మోసాలను, బీఆర్ఎస్ అభ్యర్థుల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని కోరుతున్నా తెలిపారు. కరీంనగర్ లో కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తిగా విస్మరించి మళ్లీ ఓట్ల కోసం డ్రామాలాడుతున్నరు. కాంగ్రెస్ అనుకూల కాంట్రాకర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లించడానికి నిధులుంటాయి. ఢిల్లీకి కప్పం కట్టడానికి నిధులుంటాయి. తెలంగాణ సొమ్మును దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి ఉపయోగించడానికి డబ్బులుంటాయి. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బుల్లేవంటారా? పార్లమెంట్ ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు పంపే సొమ్ముతో కరీంనగర్ లో కార్పొరేటర్లను, ప్రజాప్రతినిధులు కొంటున్నరు. అందుకోసం ఆ నిందితుడు వియ్యంకుడితో కలిసి ఓ వ్యాపారవేత్త, మాజీ ప్రజాప్రతినిధి కార్పోరేటర్లను, ప్రజాప్రతినిధులను కొంటున్నారు. కబ్జాలు చేసి వాళ్ల మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా అరెస్ట్ కావడం తథ్యం. పొరపాటున ఎవరైనా పైసలు తీసుకుంటే...వారు కూడా ఇబ్బందుల్లో పడతారు. నోటీసులొస్తాయి.. ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా. మోసాలు, దోపిడీలు చేస్తూ ఓట్లు అడగడానికి వస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొందపెట్టాలని విజప్తి చేస్తున్నా తెలియజేశారు..

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం
# అధికారంలో ఉంటేనే పేద కుటుంబాలకు న్యాయం

- ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ మే 4( ప్రజా జ్యోతి)** కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ కాలనీ అశోక్ నగర్ లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వివరిస్తూ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని వర్షాకాల పంట నుండి రైతులకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకులో లక్ష రూపాయలు వేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ,అంతటి అన్నయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, సుల్తానాబాద్ పట్టణ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు,కౌన్సిలర్ చింతల సునీత రాజు దున్నపోతుల రాజయ్య, సాయిరి మహేందర్, ,సింగిల్ విండో చైర్మన్ చీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్, పల్లె సురేష్, అమీర్శెట్టి తిరుపతి,ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్
- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి




**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -04:** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ లు, సిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్ మే 5( ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో దుబ్బపల్లి, భూపతిపూర్ ఐతరాజ్ పల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీ తో గెలిపించే ధ్యేయంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటి వరకు ఏది కూడా నెరవేర్చలేదని అలాగే రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ కు ఓటు వెయ్యొద్దని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికీ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారికి మళ్ళీ ఒకసారి గుర్తుచేసి చెప్పాలని కార్యకర్తలను కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, పిఏసిఎస్ ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు, మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్, కన్వీనర్ దీకొండ భూమేష్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



**ఇల్లంతకుంట మే 5 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టి యు డబ్ల్యూజే హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్లతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. యూనియన్ సభ్యులందరూ రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. త్వరలోనే జిల్లా కమిటీనీ ఏర్పాటు చేసుకుందామని, జిల్లా మహాసభలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యూనియన్ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. త్వరలోనే మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రఫీక్, స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొల్లం పరుశురాం, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గుర్రాల మోహన్ , సభ్యులు మామిడి కమలాకర్, జంగిటి శ్రీను, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన విద్యార్థి సంఘాలు

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాలకు విద్యార్థి సంఘాల మద్దతు



**వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిసె ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బహుజన సేన, భీమ్ ఆర్మీ, లంబాడి ఐక్యవేదిక, ఏఐఎస్ఎఫ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, టియన్ఎస్ఫ్, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని సూచించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగ రక్షణలో భాగంగా బిజెపిని ఓడించేందుకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని లక్ష్యంతో మత రాజకీయం చేస్తున్న బిజెపిని ఓటు అనే హక్కుతో ఓడించి సరైన బుద్ధి చెప్పాలని, ఇప్పుడు ఉన్న పరిస్థితులో రాజ్యాంగన్ని రక్షించుకోవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ , లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భుక్య నరేష్ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతే రాజిరెడ్డి, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘ నాయకులు కుమ్మరి దేవదాస్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ రావుకు
# మద్దతుగా బహుజన సేన ప్రచారం



**వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలంలోని సనుగుల, మల్యాల, మరిగడ్డ గ్రామాలలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వేలిచాల రాజేందర్ రావును అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాజ్యాంగ రక్షణలో భాగంగా బిజెపిని ఓడించేందుకు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేంద్రావు గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రచార నిర్వహిస్తున్నమన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించి సరైన బుద్ధి చెప్పాలని పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్,చందుర్తి మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజు, నేదూరి వినయ్, ఎడపెల్లి సారీస్, ఆసంపెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**కథలాపూర్, మే 5(ప్రజాజ్యోతి):** మండలంలోని భూషణ్రావుపేట గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి, అమ్మవార్ల కల్యాణం ఆదివారం వేడుకగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, గోవిందనామస్మరణల నడుమ కన్నుల పండువగా వివాహ వేడుకలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో స్వామి, అమ్మవార్లను వివిధ పుష్పాలు, స్వర్ణాభరణలతో అలంకరించారు. కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఈ ఎన్నిక ధనవంతులకు
# పేదలకు జరుగుతున్న పోరాటం

బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 4:** ఇప్పుడు జరగబోయే ఎంపీ ఎన్నిక పేదోడికి ధనవంతులకు జరుగుతున్న పోరాటమని బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు బిజెపి పార్టీ అభ్యర్థిగా నాకు ఒకసారి అవకాశం ఇస్తే నరేంద్ర మోడీ సహకారంతో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అని అన్నారు ఈ ఎన్నిక ధనవంతులకు పేదలకు జరుగుతున్న వర్గ పోరాటమని ఆయన అభివర్ణించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోవు పార్లమెంటు
# ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- 16 కులాలకు కాంగ్రెస్ కార్పోరేషన్లు ఏర్పాటు
- ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్
- మేర కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్




**వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని తెలంగాణ మేరు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గోన్నారు. గత ప్రభుత్వం వారు తమను ఏ మాత్రం పటించు కొలేదని, అసలు మా కులం ఒకటి ఉందనీ కూడా వారు గుర్తించాలేదన్నారు. మేరు కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బిఆర్ఎస్ పార్టీని ఎలాగైతే పక్కన పెట్టారో దేశంలో కూడా బిజెపిని పక్కన పెట్టాలని అందులో మీ భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని అందులో భాగంగా రాష్ట్రంలోని 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. దేశంలో ప్రజల స్థితిగతులను వారి జీవన విధానాలను పరిశీలించడానికి భారత్ జోడో యాత్రా చేశారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతూ ఎవరెంత వారికి అంత అనే నినాదంతో ముందుకు పోతూన్నాం అన్నారు. దేశ సంపాదనను బిజెపి ప్రభుత్వం కొంతమందికే పంచి పెడుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తాం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,రాష్ట్ర మీరు జేఏసీ చైర్మన్ మునిగల రాము, మేరు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఓదెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మంతెన దుర్గేశ్, మోతే అనిల్, శంకర్ ,సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్డియాక్ అరెస్టుతో కొత్త గుండ్ల మౌనిక మృతి

గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు

బోనకల్, మే 05, ప్రజాజ్యోతి: చేతికొచ్చిన కూతురు అకాల మరణాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్న హృదయ విధారక సంఘటన మండలంలోని కలకోట గ్రామంలో ఆదివారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి,కొత్తగుండ్ల పురుషోత్తం,సుశీలమ్మకు ఏకైక కూతురు మౌనిక (27) ఎమ్మెస్సీ జువాలజీ, బీఈడీ పూర్తి చేసి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ లో ఉద్యోగం కోసం అవనిగడ్డలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని సమాయత్తమవుతుంది కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రముఖ హాస్పిటల్ లోనే సర్జరీచేశారు, హాస్పటల్ సిబ్బంది సూచన



మేరకు హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి ట్రాన్స్ఫర్ చేశారు అక్కడ నుంచి నిమ్స్ హాస్పటల్ కి షిఫ్ట్ చేశారు డాక్టర్ లు వైద్యం చేస్తున్న సమయంలో కార్డియాక్ అరెస్టుతో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు నిమ్స్ హాస్పటల్, హైదరాబాదులో మరణించారు, ఏకైక కూతురు కావడం వల్ల అపురూపకంగా పెంచుకొన్నారు,మౌనిక మరణంతొ తల్లి దండ్రులు రోధిస్తున్న తీరు పలువురును కంటతడి పెట్టించింది,తండ్రి పురుషోత్తం గ్రామంలోని సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు,

మౌనిక మరణ వార్త తెలిసిన వెంటనే నియోజకవర్గ టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మాజీ సర్పంచ్ దంపతులు అమరయ్య దయామణి, మాజీ వార్డు సభ్యులు కొత్తగుండ్ల పురుషోత్తం,యంగల వెంకటేశ్వర్లు,మాతంగి శ్రీనివాసరావు,షేక్ మస్తాన్,రిపోర్టర్ మదార్ సాహెబ్, పాస్టర్ సుంకర రామారావు,పలుపార్టీ ల నాయకులు, ప్రముఖులు ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## తెలంగాణ ప్రజల హక్కులు కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలి

**రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్, కేసీఆర్ గారి పాలన మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరీ సహకారం తో ఖమ్మం లో బీ.ఆర్.యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం**

**ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విపలం అయింది.**

**సాగునీరు, తాగునీరు, కరెంటు కష్టాలు తీసుకువచ్చిన కాంగ్రెస్ కి ఓటు తో బుద్ధి చెప్పాలి**

**మధిర పట్టణం లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీ లో బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం**

మధిర మే 4 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాలి అంటే బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు రానున్న రోజుల్లో బీ.ఆర్.యస్ పార్టీదే భవిష్యత్ అన్నారు. శనివారం నాడు మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణం లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం తో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీ.ఆర్.యస్ జెండా ఎగరడం ఖాయమ్మన్నారు. శాసనసభ ఎన్నికల ముందు 420 మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామని రైతులు, ప్రజల నుండి వినిపిస్తుందని తెలంగాణ ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరు, తాగునీరు, కరెంటు కష్టాలు తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు తో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో రైతాంగం తో పాటుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు



చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రైతులకు పండిన వరి పంటకు రూ. 500/- వందల రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు అడగడానికి కాంగ్రెస్ వాళ్లు వస్తే మహిళలకు ప్రతి నెల ఇస్తా అన్న 2500/- వందల తో పాటుగా కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వాలని నిలదీయండి అని తెలిపారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించిన తీరును వివరించాలని కోరారు, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా లాంటి విప్లవాత్మక పథకాలు దేశం లోనే ఎక్కడ లేవని అలాంటి పథకాలను తెలంగాణ రాష్ట్రం లో అమలు చేసి రైతుకు పెట్టుబడి సహాయం, పుష్కలంగా సాగునీరు, ఉచిత విద్యుత్, పంట కొనుగోలు చేసి రైతు కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. తను ఎంపీ గా గెలవకముందు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని తరువాత కేంద్రం పై పోరాడి పలు రోడ్లను నేషనల్ హైవే లాగా మార్చడం తో పాటుగా వందల కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకువచ్చి ఎన్నో గ్రామాల మధ్య లింక్ రోడ్లను బీటీ రోడ్లగా మార్చమని గుర్తు చేశారు అలానే రైల్వే పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సహకార సంఘం చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చావా వేణు, కూన నరేందర్ రెడ్డి, అబ్బూరి రామన్ సహ పలువురు ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజాజ్యోతి వరుస కథనాలతో ఫ్లయింగ్ స్క్వాడ్ దాడులు..

**బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారి ఘాటు వ్యాఖ్యలు**

**కొంచెమైనా బుద్ధి ఉండాలి.. కొన్ని రోజులు ఓపిక పట్టలేరా.?**

**రాత్రి మావాళ్ళు వచ్చి చెప్పారు కదా.. ఆ మాత్రం సోయిలేదా.?**

**భద్రాద్రి సాక్షిగా మద్యం మాఫియా దందాను పరోక్షంగా ఒప్పుకున్న ఎక్సైజ్ అధికారి**

భద్రాచలం, మే 05, ప్రజాజ్యోతి

కంచె చేను మేసే చందంగా ఉంది భద్రాచలంలో ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు. మామూళ్ల మత్తులో జోగుతూ పైకి మాత్రం గురువింద సామెతగా వ్యవహరిస్తున్నారు ఆబ్కారి శాఖ అధికారులు. ఎందుకు నిదర్శనమే ఆదివారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ జరిపిన దాడులు.

వివరాల్లోకి వెళితే పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో సందుకొక బెల్ట్ షాపు ఏర్పాటు చేసి పగలు, రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్న నేపథ్యంలో విసిగిపోయిన భద్రాచలం పట్టణ ప్రజలు పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు బెల్ట్ షాపుల గురించి ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేసిన భద్రాచలం ఎక్సైజ్ అధికారులు ప్రత్యక్షంగా సిండికేట్ దందాకు సహాయం అందిస్తూ పరోక్షంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తు వచ్చారు. పై అధికారులు వస్తే స్థానిక అధికారులే సిండికేటు వ్యాపారస్తులకు సమాచారం అందిస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం భద్రాచలం పట్టణంలోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేయవలసిందిగా స్థానిక ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. ముందు స్థానికంగా లేనన్న ఎక్సైజ్ సీఐ తర్వాత అక్కడికి వచ్చి



అక్కడే ఉన్న మీడియాను గమనించకుండా బెల్ట్ షాప్ నిర్వాహకుడిపై విరుచుకుపడ్డారు. కొన్ని రోజులు ఆగమని చెప్పాను కదా ఇంత కక్కుర్తి ఏమిటని మండిపడ్డారు. నిన్న రాత్రి రమేష్ చెప్పలేదా అంటూ ప్రశ్నించారు. ఇంతకూ ఎక్సైజ్ సీఐ గారు చెప్పిన రమేష్ ఎవరూ అని ఆరా తీయగా అతగాడు సిండికేట్ లో ప్రధాన పాత్రధారి అని బెల్టు షాపులకు మద్యం సరఫరా అతని కనుసనల్లోనే జరుగుతుందని తెలిసింది.

కాగా ఎక్సైజ్ సిఐ బెల్ట్ షాపు నిర్వాహకుడితో మాట్లాడిన మాటలు చూస్తుంటే ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే సిండికేట్ దందా నడుస్తున్నట్లుగా తేటతెల్లమవుతుంది."రమేష్ చెప్పలేదా" అనడంలో స్థానికులు పలు అర్థాలు వేసుకున్నారు. పై అధికారులు దాడులు నిర్వహిస్తున్నప్పుడు బెల్ట్ షాపుల నిర్వాహకులకు భద్రాచలం ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది ముందుగానే సమాచారం ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం నుండి వేలకు వేలు జీతాలు తీసుకుంటూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించకుండా మామూళ్ల మత్తులో సిండికేటు నిర్వాహకులకు చేదోడు వాదోడుగా ఉంటున్న దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖాళీ అవుతున్న బిఆర్ఎస్ ...

**దళితులకు ఎప్పుడు అండ గా ఉండేది కాంగ్రెస్ పార్టీ...**

**సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి**

జూలూరుపాడు, మే 5, ప్రజాజ్యోతి:

దళితుల సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జూలూరుపాడు మండల పరిధిలోనీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక



సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు.

జూలూరుపాడు పంచాయతీ పరిధిలోనీ అంబేద్కర్ కాలనీ నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు మోదుగు రామకృష్ణ ఆధ్వర్యంలో జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం తెచ్చి చట్టబద్ధత కల్పించడం, ఆహార భద్రత చట్టం, భూపంపిణీ, బ్యాంకుల జాతీయకరణ, పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు వంటి వాటితో దళిత, గిరిజన, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడింది కాంగ్రెసేనన్నారు. ఈ కార్యక్రమంలో మంద నరసింహారావు, సంతాపురపు పేరయ్య, మోదుగు మణికుమార్, ఎలుక పల్లి నరేష్, పోతురాజు ఆనందరావు, నారపోగు చిన్న నరసింహారావు, మంద కృష్ణయ్య, కంచపోగు నాగరాజు, కనకపుడి నరసింహారావు, నారపోగు కృష్ణ, మంద పెద్ద నరసింహారావు, మోదుగు కమలమ్మ, మంద సోవమ్మ, నన్నేపోగు జార్జి, పోతురాజు నరసింహారావు, తత్తరముడి దుర్గాప్రసాద్, సంతాపురపు ప్రవీణ్, గోలి ప్రవీణ్, మంద మహేష్, గార్లపాటి గణేష్, కంచ పోగు గోపి, సురేష్, కృష్ణయ్య, మోదుగు శ్రీకాంత్, ఎలుక పల్లి ఏసు మని, కనకపుడి దుర్గ, వీణ, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో వేటగాళ్లను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

మధిర మే 4 ప్రజా జ్యోతి

వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు మధిర రేంజిలోని ఎర్రుపాలెం మండలం భీమవరం రిజర్వు ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 64 లోని అయ్యవారి గూడెం గ్రామంలో శుక్రవారం మే 3 వ తారీకు రాత్రి వేటగాళ్లు బుల్లెట్లతో లోడు చేసిన తుపాకీ తో వేటకు ప్రయత్నించిన ఇద్దరు వేటగాళ్లను అటవీ శాఖ అధికారులు మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్



విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం, సిద్ధార్థ విక్రమ సింగ్ ఐ ఎఫ్ ఎస్ మధిర ఫారెస్ట్ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చేశారు. ఉప్పల సురేష్ నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారుల బృందం విశ్వసనీయ సమాచారం తో అధికారుల బృందం బెమ్మార %శీ% సంఘటనా స్థలానికి చేరుకొని అడవి జంతువులను వేటాడటానికి వచ్చిన వేటగాళ్లను అదుపులోనికి తీసుకున్నారు.

వేటగాళ్ల వివరాలు ఇలా ఉన్నాయి: వేటగాళ్లను ఏ వన్, ఏ శ్రీనివాస్ వయసు 52 ఇనగడప గ్రామస్తుడు, ఏ టు పి కృష్ణారావు, వయసు 53 ఇతను కొత్తపల్లి గ్రామస్తుడు. %ూ3జూ% మారేశ్వర్ రావు ఇతను ఆటో నడుపుతాడు మరియు మాంసం వ్యాపారం చేస్తాడు. ఏ ఫోర్ అనే అతను పరారీలో ఉన్నాడు, ఏ వన్, ఏ టు, ఏ ఫోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించిన వారు. %ూ%3 అనే అతను తెలంగాణ రాష్ట్రం మధిర మండలం లకు సంబంధించిన వాడు. ఏ వన్ ఏ శ్రీనివాస్ తన తండ్రి వద్ద ఉన్న తుపాకీతో ప్రాక్టీస్ చేసేవాడు. ఇద్దరు వేటగాళ్లు తమ ద్విచక్ర వాహనములతో వేటలో ఉండగా అటవీ అధికారులు వాహనములను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. వేటగాళ్లను వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద అరెస్టు చేసి మధిర మొదటి తరగతి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినారు. ఆపరేషన్ను మధిర ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయలక్ష్మి ఎంతో ధైర్య సాహసాలతో తమ టీం సభ్యు లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ బి నాగేశ్వరరావు, ఎం రమేష్, ఎల్ సురేష్, పి శ్రీనివాసరావు, బి రాజేందర్, రాంబాబు లతో కలసి ఈ ఆపరేషన్ ను విజయవంతం చేసినారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఎఫ్ బి ఓ లా అందరికీ రాష్ట్రస్థాయిలో అవార్డులను అందించవలసినదిగా ప్రభుత్వమునకు సిఫారసు చేయనున్నట్లు సిద్ధార్థ విక్రమ సింగ్ ఐఎఫ్ఎస్ విలేకరుల సమా దేశంలో తెలిపారు.

వేటగాళ్లు ఉపయోగించిన తుపాకీ, మరియు బుల్లెట్లు ను రెండు మోటార్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపినారు.

# ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేరు: రేగా

గుండాల, మే 05, ప్రజాజ్యోతి :

ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేరని టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అన్నారు. గుండాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయత్నిస్తుందని ప్రజలు ఈసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రజల గుండెల్లో కూడుగట్టుకొని మూడోసారి అధికారంలోకి వస్తాడని కాంగ్రెస్ పార్టీ గ్రహించి గెలవలేమనే భీమతో అనేక హామీలు ఇచ్చి హామీలను నిలబెట్టుకోకుండా టిఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేయడం విడ్డూరమన్ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9 మొదటి సంతకం అన్ని హామీలపై ఉ ంటుందని చెప్పింది వారే తిరిగి అధికారంలోకి వచ్చాక వంద రోజులు హామీలను హామీలను పరిష్కరిస్తాం అన్నది వారే ఈరోజు తిరిగి వంద రోజుల్లో అవకాశం ఉన్న చేయలేని వారు పార్లమెంట్ ఎన్నికల్లో హామీలన్నీ నెరవేరుస్తాం టైం కావాలంటూ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతుబంధు నాలుగు ఎకరాలకే పరిమితి చేసి రైతు భరోసా ఇవ్వకుండా దాన్యంకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వకుండా కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇవ్వకుండా మహిళలకు 2500 ఇవ్వకుండా అన్ని ఇచ్చేమంటూ మళ్లీ ఎన్నికలకు అడుగుతున్నారు. ప్రజలు నాలుగు నెలల్లోనే వీధి వీరి పాలనపై నమ్మకం లేదని తెలుసుకొని ఈసారి టిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి కంకల బద్ధులై ఉన్నారన్నారు. హామీలను నిలబెట్టుకోమని అన్నందుకు మాపై రేవంత్ రెడ్డి సీఎం అవదాలో మాట్లాడలేని మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. హామీలను అమలు చేయమని తప్ప ప్రజలపై ప్రజల కోసం అడగడం



తప్ప కాంగ్రెస్ నాయకుల చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భవాని శంకర్, వట్టం రాంబాబు, తెల్లం భాస్కర్, తిరు కొల్లూరి, రాము గడ్డం, రమేష్, మిట్ట రాములు, రాంబాబు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలమైన మాకు న్యాయం చేయరా..!

ఇల్లందు, మే 05, ప్రజాజ్యోతి :

మేము నివాసం ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలి. మా భూములలో గిరిజనేతరులకు ఐటీడీఏ ఇచ్చిన టెండర్లు రద్దుచేసి మాకు అవకాశం కల్పించాలని లేదంటే ఈసారి ఎన్నికల్లో ఓటు ఎవరికీ వేయమంటూ గిరిజనులు పోస్ట్ చేసిన ప్రకటన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలానికి చెందిన ప్రశాంత్ నగర్ పంచాయతీలో గరిమెళ్ళపాడు గిరిజనుల ఆవేదన. మొర ఆలకించే నాధుడు లేక ఎంతోమంది అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన స్వచ్ఛమైన గిరి పుత్రుల గిరిజన దీన గాధ.

దశాబ్దాలుగా మొక్కను నమ్ముకుని బతుకుతున్న వాళ్ళం.. ఏ ప్రభుత్వం వచ్చినా మాకు అన్యాయమే జరుగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాము. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ గరిమెళ్ళ పాడు గ్రామ ఆదివాసి గిరిజనులు. 1983 అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలంలో దాదాపు 100 ఎకరాల మా భూమిని ఐటీడీఏ తీసుకున్నట్లు చెబుతున్నారు. గిరిజనులమైన మాకు జీవనోపాధి కోసం శాశ్వత ఉపాధి కల్పిస్తామని మమ్మల్ని నమ్మించి మా భూముల్లో నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. కొంతకాలంగా మాకు ఉపాధి చూపించి ఉద్యోగస్తులమని నమ్మించారని, అనంతరం మాకు తెలియకుండా మా భూమిని ఐటీడీఏ సొంతం చేసుకుని 2010 సంవత్సరం నుండి కూలి పని సైతం లేకుండా మమ్ములను వెళ్ళగొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గూడును గత ప్రభుత్వ హయాంలో రెండుసార్లు కూల్చివేసి నేలమట్టం చేసినా, గిరిజనులమైన తాము తమ పిల్లలతో పోలీస్ స్టేషన్ లో నిర్బంధించినా, పోరాటం చేసి చివరకు గవర్నర్ వరకు వెళ్లి వేసుకున్న గుడిసెలను కూల్చివేయకుండా కాంగ్రెస్, మిత్రపక్షాల మద్దతుతో ఆపుకోగలిగామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన




ప్రజా ప్రభుత్వమైన చొరవ చూపి తమ ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించి మాకు ఒక గూడును ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు. 2019లో ఎంపీ ఎన్నికల్లో మేము ఓటు వేయమని మాకు న్యాయం కావాలని నిరసన చేపడితే అప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ఏపీవో, ఆర్డీవోలు, డీఎస్పీలు అందరూ వచ్చి మా గరిమెళ్ళ పాడు గ్రామానికి, మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ మాకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. దీంతో మరోసారి జెడ్పిటీసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం మరోమారు ఓట్లను వేయమని నిరాకరించడంతో మీకు ఉపాధి కల్పిస్తామని ఐటిడిఏ ఏపీవో, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ లు, ఎంపీడీవోలు అందరూ కలిసి దాదాపు ఐటీడీఏ నుండి రూ. 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులను మంజూరు చేస్తున్నట్లుగా అప్పటికప్పుడు కాగితాలను తెప్పించి మరోసారి నమ్మించి మోసం చేశారన్నారు. అనంతరం జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లో సైతం అప్పటి ఎమ్మార్వో నాగుబాయి, ఐటీడీఏ పీవోను తీసుకువచ్చి 10 రోజుల్లో మీ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ పత్రం సైతం రాసి ఇచ్చి మరోసారి మోసం చేశారని తెలిపారు. గిరిజనులమైన మమ్ములను ఐటీడీఏ కాకుండా అందరూ అధికారులు ఇప్పటికీ అనేక మార్లు మోసం చేస్తూనే ఉన్నారన్నారు.

మా గిరిజనుల భూములైన గరిమెళ్ళపాడు భూములలో గిరిజనేతరులకు అవకాశం కల్పిస్తూ ఐటిడిఏ టెండర్లు ఇచ్చిందని, అదే పనులను మాకు ఇచ్చినట్లయితే గరిమెళ్ళపాడు గిరిజనుల%శీ%దరం కలిసి చేసుకొని ఐటీడీఏకు చెల్లించాల్సిన మొత్తాన్ని మేమే చెల్లించి ఉపాధి పొందే అవకాశం ఉంటుందని వేడుకుంటున్నారు. కానీ మాకు ఏమాత్రం అవకాశం కల్పించకుండా మా పట్ల నిర్లక్ష్యాన్ని చూపుతున్న ఐటిడిఏ మాపై దయ చూపాలని కోరుతున్నారు. ఇప్పటికైనా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ ఆదివాసీ నగర్ లో మేము వేసుకున్న నివాసాలకు ఇంటి నెంబర్లు కేటాయించి, గిరిజన ప్రాంతంలో మాకు స్వేచ్ఛ జీవించే హక్కును కల్పించాలని కోరుతున్నామన్నారు.

అంతేకాకుండా ఐటీడీఏ నర్సరీలో గిరిజనేతరులకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసి గిరిజనులమైన మాకు టెండర్లు ఇవ్వాల్సిందిగా ఆర్డర్లు జారీ చేయాలని వేడుకుంటున్నారు. మరోమారు మమ్ములను మోసం చేయాలని చూస్తే ఎవరికి అవసరం లేని మా జీవితాలు ఇలాగే గడిపేస్తామని తేల్చి చెప్పారు. మా మొర ఆలకించే నాయకులు, అధికారులు, ప్రభుత్వాలు లేనందున పార్లమెంట్ ఎన్నికల్లో తామందరం మరోసారి ఓట్లను బహిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. దయచేసి అమాయక గిరిజనులమైన మాపై జాలి చూపించి, ప్రజలకు వజ్రాయుధంగా ఉ పయోగపడే ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రభుత్వం ఒకపక్క ప్రచారాలు నిర్వహిస్తుంటే మాకు న్యాయం జరగలేదంటూ మేము ఓటు వేయమంటూ ఒక ఊరు ఓట్లను బహిష్కరిస్తుంటే మాకు పాలకులు, అధికారులు ఎలాంటి న్యాయం చేస్తారో మేము వేచి చూస్తామంటున్నారు.

# నల్లగొండ జిల్లాలో అకాల వర్షం

**మొదటిపేజీ తరువాయి..**

ఎనిమిది పశువులు మృత్యువాత పడ్డాయి.తాటి, కొబ్బరి చెట్లపై పిడుగులు పడి మంటలు చెలరేగాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ఈ వర్షం ప్రజలతోపాటు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అడ్డగూడూరు మండలం కోటమర్తిలో పిడుగుపాటు వ్యక్తి చనిపోయాడు. ఒక బర్రె మృతి చెందింది. గుండాల మండలం తుర్కలషాపురం ఒక బర్రె, వలిగొండ మండలం వెంకటాపురంలో ఒక ఆవు, సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జలో రెండు ఆవులు, ఆత్మకూర్.ఎం మండలం పారుపల్లిలో ఒక ఎద్దు, చండూరు మండలం ఉడుతపల్లిలో ఆవు పిడుగుపాటుకు మృతిచెందాయి. వర్షంతో వాతావరణం చల్లబడగా ఎండ వేడిమి నుంచి జనం ఉపశమనం పొందారు. ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనాలకు వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఐదురోజులపాటు వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేరొన్నది. ఈ మేరకు



వివిధ జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. మరోవైపు పలు ప్రాంతాల్లో వడగాలులు కొనసాగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. దాంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అకడకడా వర్షం కురిసింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ , వరంగల్, హనుమకొండ, యాదాద్రిభువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగద్వాల జిల్లాల్లో అకడకడా వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేరొంది. మంగళవారం సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మలాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. బుధవారం నుంచి గురువారం వరకు పలు చోట్ల భారీ, మరికొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

## నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలి

### పథకాల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
### ఎల్లారెడ్డి బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్

ఎల్లారెడ్డి మే 5 (ప్రజా జ్యోతి)

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజుల సురేందర్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్





ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా పట్టణ కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని టిఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీతో పాటు పంటకు ముందే రైతుబంధు వేస్తామని గొప్పలు చెప్పి పూర్తిగా విఫలమైందన్నారు. మొత్తం పేరుతో బిజెపి పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వస్తున్నారని వారి మాటలు రమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను హరి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు సతీష్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచారం

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మే 5

మండల కేంద్రంలోని దుర్గం, జెమిని, కొత్త వాధి తండా మరియు బిర్ మల్ తండాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. మదన్మోహన్ నాయకత్వంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాను రాను మంచి పథకాలను ప్రవేశపెడుతుందని కార్యకర్తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీట్యా నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

**మొదటిపేజీ తరువాయి..**

ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రస్తుత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నార్టీలు అధిక శాతం మంది ఉన్నారని, వారికి ప్రస్తుతం ఉ న్న 50% రిజర్వేషన్లు సరిపో వడం లేదని, వాటిని పెంచాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. రిజర్వేషన్ ల వల్ల నే పేదలు బతకగలుగుతున్నార ని, పేదల రిజర్వేషన్లను గుంజు కొని, వాటిని రద్దు చేసే యోచ నలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభు త్వం యోచిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే తెలంగాణలో ఇస్తు న్న పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని పేర్కొన్నా రు. తెలంగాణలో ప్రతి పేద మహిళలకు నెలకు రూ 2500 తమ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, వీటికి అదనం గా కేంద్రం లో తమ ప్రభుత్వం వస్తే అదనంగా ఎనిమిది వేల రూపాయలను నెలవారి ఖాతా లో జమ చేస్తామని మొత్తం సం వత్సరానికి లక్ష రూపాయలు అందజేస్తామని, తెలంగాణలో ప్రతి మహిళ 1,30,000 ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం పొందగలరని ఆయన పేర్కొ న్నారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపో తుందని కేంద్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వస్తే ని రుద్యోగ సమస్యను రూపు మా పుతామని ప్రతి నిరుద్యోగికి గ్యారెంటీగా ఉద్యోగం కల్పిస్తా మని, అంతవరకు నిరుద్యోగ భృతిని అందజేస్తామని పేర్కొ న్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అన్నారు. ప్రతి నిరుద్యోగి డిగ్రీ పూర్తి చేసిన వెం టనే ప్రత్యేక శిక్షణ కల్పించి ఒక సంవత్సరం వరకు బృతి ఇచ్చి సంవత్సరం అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని పేర్కొ న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తుందని, గత ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు 6 గ్యారంటీల ను అమలు చేసి చూపిస్తున్నా మని పేర్కొన్నారు. తెలంగాణ లో గత కొన్ని సంవత్సరాల కాలంగా ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్య లను తప్పకుండా పరిష్కరిస్తా మన్నారు. దేశంలో మొట్టమొద టిగా ఆదివాసి గిరిజనులేనని వారికి భూమి పై అన్ని హక్కు లు ఉన్నాయని, సర్వహక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశ ముఖచిత్రాన్నే మార్చేస్తామ ని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రస్తుతమున్న నరేంద్ర మోడీ ప్రభు త్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని, మరోసారి అధికారం లోకి వస్తే తప్పకుండా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారు స్తుందని, ఆ రాజ్యాంగం వల్లనే పేదలు నేడు అన్ని రంగాల్లో రా ణిస్తున్నారని, అటువంటి రా జ్యాంగాన్ని రద్దు చేస్తామనడం బిజెపి ప్రభుత్వం కు తగదని, ఆ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి రాజ్యాం గాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే రా జ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉ పాధి కరువై వలసలు వెళ్తున్న నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రస్తుతం 250 రూ పాయలు మాత్రమే చెల్లిస్తున్నా రని, మండుటెండల్లో కష్టపడి పనిచేస్తున్న కూలీలకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 400 పెంచుతామని అన్నా రు. ఉన్నత ప్రభుత్వ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంఖ్య పెంచుతామని, ప్రస్తుతం అతి తక్కువ మంది ఉన్నతాధి కారులుగా అట్టడుగు వర్గాలు వారు ఉ న్నారని, వారి సంఖ్య ను మరింత రెట్టింపు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత పదవులలో అగ్రవర్ణాల వారే ఉంటున్నారని, ఆర్థికంగా బల పడిన వారు ఉన్నత పదవుల ను అధిరోహిస్తున్నారని, తాము పేదల సర్కార్ కేంద్రంలో ఉం డాలని కోరుకుంటున్నామని, పేదల కాంగ్రెస్ సర్కార్ అధి కారంలోకి వచ్చిన వెంటనే పేద లకు పెద్ద పీటవేస్తామని అన్నా రు. దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజనులు ఎనిమిది శాతం ఉ న్నారని వారికి 10 శాతం రిజ ర్వేషన్లు కల్పించవలసిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలు 75% మంది ఉన్నారని, వారికి ప్రస్తుతం కల్పిస్తున్న 50 శాతం రిజర్వే షన్లు ఏమాత్రం సరిపోవటం లేదని, రిజర్వేషన్ల శాతం తప్ప కుండా పెంచుతామని అందరికీ రిజర్వేషన్ల ఫలాలు అందే విధం గా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఒక ఆదివాసి గిరిజన మహిళ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో ఉందని, ఆదివాసి గిరి జన పేద మహిళ అయిన ఆత్రం సుగుణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తాము గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుం డా అమలు చేసి తీరుతున్నా మని ప్రస్తుతం ఐదు అమలవు తున్నాయని పేర్కొన్నారు. వచ్చే తొమ్మిదిలోగా రైతు భరో సా పథకం నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తామని, ఆగ స్టులోగా రైతులకు ఇచ్చిన హా మీ మేరకు రెండు లక్షల రుణా లు తప్పకుండా మాఫీ చేసి తీ రుతామని పేర్కొన్నారు. గత



పది ఏళ్ళు పరిపాలించిన బి ఆర్ ఎస్, బిజెపి లు తెలంగాణ కు చేసిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణకు గత పదేళ్లలో ఏ మాత్రం నిధులు ఇవ్వలేదని, ఏమాత్రం అభివృద్ధి చేయలే దని, తాము అనేక పథకాలు అడిగితే తెలంగాణకు కేవలం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిం దని ఆయన దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో ఆదిలాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత ను ప్రతి ఒక్కరు తీసుకోవాలని అభివృద్ధి పరిచే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకొని అన్ని రంగాలలో అభి వృద్ధి పరుస్తామని ఆయన పే ర్కొన్నారు. మంత్రి సీతక్క మా ట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, ఈ జిల్లాను అభివృద్ధి పరచే బాధ్యతను తాను తీసు కుంటామని పేర్కొన్నారు. గత పది ఏళ్లుగా ఆదిలాబాద్ జిల్లా పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఆమె పేర్కొన్నారు. ఒ పేదింటి ఆడపడుచును తాము 75 ఏళ్ల చరిత్రలో ఆదిలాబాద్ నుంచి ఎన్నికల బరిలో దించామని ఏ పార్టీ చేయని సాహసం తాము చేశామని, పేద మహిళ అయి న ఆత్రం సుగుణ అని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. నాయకులు అద్దంకి దయాకర్ మాట్లాడు తూ బిజెపి ప్రభుత్వం రాజ్యాం గాన్ని రద్దు చేసే కుట్ర పన్ను తోం దని, దానిని తిప్పికొట్టవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న బిజెపికి గుణ పాఠం చెప్పాలని, రామున్ని మొక్కుడే, బిజెపిని తొక్కుడే అనే నినాదంతో ముందుకు వెళ్తామని, ఆయన పేర్కొన్నా రు. నరేంద్ర మోడీ ఒక చేత గా ని దద్దమ్మ అని, అమిత్ షా ఒక లఫుట్ అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రా ములు నాయక్, ఎమ్మెల్సీ మ హేష్ కుమార్ గౌడ్, మాజీ మం త్రులు వేణుగోపాల చారి, అల్లో ల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేంద్ర జాదవ్, శ్రీహరి రావు, పురాణం సతీష్, మాజీ ఎమ్మె ల్యేలు నారాయణరావు, పటేల్ రేఖా నాయక్, రాథోడ్ బాపూ రావు, నాయకులు కంది శ్రీని వాస్ రెడ్డి, ఆడే గజేందర్,భరత్ వాగ్మారే, శ్రావణ్ నాయక్, తది తరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించేలా కృషి చేస్తా

– జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గుర్రపు మచెందర్

ఎల్లారెడ్డి, మే 5,(ప్రజా జ్యోతి)

వ్యవసాయాధారిత పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు కల్పిస్తానని , జహీరాబాద్ పార్లమెంట్ ఏ ఐ బి ఎఫ్ అభ్యర్థి గుర్రపు మచ్చేందర్ ఎన్ ఆర్ఐ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఆనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ, జహీరాబాద్ నియోజక వర్గం అభివృద్ధిలో






వెనుకంజలో ఉందని, తనను ఎంపి గా గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని, ఇందుకోసం యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్థానని, పెండింగ్ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసి, నియోజకవర్గం ను మరింత సుందరంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అమెరికా కెనడా ఆస్ట్రేలియా యూకే వంటి ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే వారికి కావలసిన సహాయ సహకారాలు అందించి వారికి హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేస్తానన్నారు. అందరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకోరావడానికి ధనవంతు కృషి పల్లెలకు రోడ్డు రవాణా వ్యవస్థను అనుసంధానం చేయడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిలా పండిన పంటకు మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తానని వారు తెలిపారు.తనకు ఒక్క మారు అవకాశం ఇచ్చి గెలిపించాలని, ఇందుకోసం సింహం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అలాగే మరోవైపు వాహనంలో కళా బృందం ద్వారా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్యకర్తలు తదితరులు అన్నారు.

## రెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భారీ ప్రచారం

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 5

రామారెడ్డి మండలంలో నీరెడ్డిపేట గ్రామంలో నారెడ్డి మోహన్ రెడ్డి,అధ్యక్షులు మద్దికుంట నర్సా గౌడ్, ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో గ్రామ అధ్యక్షులు నాయిని నర్సింలు, గ్రామ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కుమ్మరి శంకర్,యూత్ అధ్యక్షులు బద్ది సతీష్, పొనిగంటి అంజి,మొండి సాయిలు,లింగం,విజయ్, రంజిత్ గౌడ్,ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ జన జాతర సభ గ్రాండ్ సక్సెస్

### సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)మే 05:

మాజీ అల్లంపూర్ శాసన సభ్యుడు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆదివారం నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ జన జాతర సభ ఏర్పాటు చేయగా ఈ సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హాజరై వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాకముందు 12 మంది విద్యార్థులు బలిదానం అయిన విషయం చూసి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే తెలంగాణ రాష్ట్ర%శీ% అంతట కూడా నాశనం చేసినాడు కేసీఆర్. అంతేకాకుండా నిరుద్యోగులకు ఏమాత్రం ఉద్యోగం ఇవ్వలేదు,కేంద్రంలో కూడా బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ పది సంవత్సరాల లో రైతులకు రుణమాఫీ చేయలేదు.కానీ మోడీ చేసింది ఒక్కటే ఏమిటంటే 22 కుటుంబాలకు లక్షల కోట్లు వాళ్లకు పెట్టడం జరిగింది.కానీ భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలను ఏమాత్రం చూసింది లేదు కానీ మళ్ళీ బిజెపి ప్రభుత్వం వస్తే అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని మార్చడం జరుగుతుంది. అంత మాత్రమే కాకుండా రిజర్వేషన్ 50% కూడా తీసేయడం జరుగుతుంది.ఆ తరువాత భారతదేశంలో ఉన్న ప్రజలనంతట కూడా నాశనము చేస్తారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తే 50% రిజర్వేషన్లు కాకుండా ఇంకా ఎక్కువ కూడా ఇవ్వడం జరుగుతుంది.నిరుద్యోగులు ఉ న్నటువంటి వారికి ఉద్యోగం కల్పించే విధంగా కచ్చితంగా జరుగుతుంది.అదేవిధంగా మహిళలకు ప్రతి నెలకు 8500 మీ అకౌంట్లో వేయడం జరుగుతుంది.అలా సంవత్సరానికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో వేయడం జరుగుతుంది. ఎందుకంటే కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అది నెరవేరుస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రీతిగా తెలంగాణలో ఫ్రీబస్ మహిళలకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా 500 కు సిలిండర్,మరియు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవన్నీ కూడా కొన్ని జిల్లాలలో అమలు కాలేదు. కొన్ని జిల్లాలలో అమలు అయ్యాయి.అమలయ్యే సమయంలో ఎన్నికల కోడ్ రావడం జరిగింది.ఎన్నికల అయిపోయిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ రైతులకు చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మీ యొక్క జిల్లాలకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది.అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నిచోట్ల కూడా భారీ మెజార్టీతో గెలిపించాలి. గెలిపించినట్లయితే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఆవుతాడు.అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఏమేమి చేయబోతుందో అదంతా కూడా కచ్చితంగా చేసి చూపిస్తానని రాహుల్ గాంధీ మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా బిజెపి పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే భారతదేశం అంతట కూడా నాశనం అయిపోతాది. ఎందుకంటే ఈ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్ పార్టీని తొక్కి వేయాలని ఆలోచనతో వారు ఉన్నారు కాబట్టి వారి యొక్క ఆలోచనను మన కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు అంత కూడా కలిసి ఆ పార్టీలను తొక్కే విధంగా మనమంతా కూడా సిద్ధంగా ఉ ండాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో 70 సంవత్సరాలలో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చినారో అవన్నీ కూడా అప్పట్లో నెరవేర్చడం జరిగింది. ఇప్పుడు కూడా ఆ విధంగానే జరగడం జరుగుతుంది కాబట్టి మహిళలు,నిరుద్యోగులు, రైతులు అందరు కూడా ఒక్కసారి ఆలోచన చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని వారు




మాట్లాడడం జరిగింది.అంత మాత్రమే కాకుండా ఉపాధి పని ఇప్పుడు చేస్తున్న దినాలలో 250 రూపాయలు వస్తున్నాయి కానీ అవి ఏమాత్రం మీకు సరిపోవడం లేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉపాధి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి 400 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 60 రూపాయలకు పెట్రోల్ ఉండేది కానీ ఇప్పుడు వంద రూపాయలకు పెంచింది బిజెపి పార్టీ అదే కాకుండా 60 లేదా 70 రూపాయలు ఉన్నాయి నూనె ప్యాకెట్ 150 పెంచడం జరిగింది బిజెపి పార్టీ ఈ విధంగా ప్రజలను నాశనం చేస్తూ ప్రజల నుంచి డబ్బును దోచుకుని ఎవరైతే బినాములుగా ఉన్నారో అటు వారికి ఇక్కడ సొమ్ముంతా తీసుకుపోయే వారికి అప్పజెప్పడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అలాంటివి ఏమాత్రం జరగదు ప్రజలకు, మహిళలకు ప్రత్యేకంగా ఆదివాసులకు, గిరిజన మహిళలకు ప్రతి ఒక్కరు కూడా ప్రత్యేకంగా వారికి ఒక లిస్ట్ ఏర్పాటు చేసి వారికి అందరూ కూడా ఉద్యోగ కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్య తీసుకుంటుంది అని చెప్పేసి మాట్లాడడం జరిగింది.

కనుక మీరందరూ కూడా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి బిజెపి పార్టీని, టిఆర్ఎస్ పార్టీని ఓడగొట్టాలంటే మనమంతా కూడా ఏకతాటిగా ఉండి మన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా నిలబడినటువంటి డాక్టర్ మల్లు రవిని బారి మెజార్టీతో గెలిపించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంపత్ కుమార్, జడ్పీ చైర్మన్ సరిత తిరుపతి తిరుపతయ్య. వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి.నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967